Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్




IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 24 | గురువారం 19 జూన్ 2025 | పేజీలు : 12 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## దేశంలో
# మళ్లీ కరోనా అలజడి..

- నాలుగు కొత్త ఒమిక్రాన్ సబ్ వేరియంట్లు గుర్తింపు!
- మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు
- ఒమిక్రాన్ నాలుగు కొత్త ఉపరకాలే కారణమని వెల్లడి
- ఎల్ఎఫ్.7, ఎక్స్ఎఫ్జీ, జేఎన్.1.16, ఎన్బీ.1.8.1 గా గుర్తింపు
- మే నెల నుంచి ఎక్స్ఎఫ్జీ వేరియంట్ ప్రభావం ఎక్కువ
- ప్రస్తుతం 6483 యాక్టివ్ కేసులు, ఈ ఏడాది 113 మరణాలు
- కేరళ, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీలో వైరస్ వ్యాప్తి అధికం

న్యూఢిల్లీ- సూర్యవాస్తవం, జూన్ 18



దేశవ్యాప్తంగా ఇటీవల కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ తాజా కేసుల పెరుగుదలకు ఒమిక్రాన్‌కు చెందిన నాలుగు కొత్త ఉపరకాలే (సబ్ వేరియంట్లు) కారణమని పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవీ) నిర్ధారించింది. జీనోమ్ సీక్వెన్సింగ్ ద్వారా - మిగతా 2లో..

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల
# అభివృద్ధికి సహకరించండి

- కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ
- కేంద్రమంత్రి పాశ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన లోకేశ్
- రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి
- ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని పాశ్వాన్ హామీ
- 'యువగళం' పుస్తకాన్ని చిరాగ్ పాశ్వాన్‌కు అందించిన లోకేశ్



న్యూఢిల్లీ- సూర్యవాస్తవం, జూన్ 18

పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తో మంత్రి లోకేశ్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, - మిగతా 2లో..



# అమిత్ షాతో మంత్రి లోకేశ్ భేటీ

- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ
- సాయంత్రం మరికొందరు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యే అవకాశం
- ఉదయం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తోనూ సమావేశమైన మంత్రి

2లో

## ఫాస్టాగ్ వార్షిక పాస్..
# ఇదో గేమ్ ఛేంజర్

- ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం
- ఇది రహదారి ప్రయాణంలో గొప్ప మార్పు తెస్తుందన్న పవన్
- రూ. 3వేల పాస్‌తో వాహనదారులకు ఆర్థిక వెసులుబాటు
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి పవన్ కృతజ్ఞతలు
- ఆగస్టు 15 నుంచి ఈ నూతన పాస్ విధానం అమలులోకి..




అమరావతి - సూర్యవాస్తవం, జూన్ 18

జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర్ణయం, భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ 'ఎక్స్ (ట్విట్టర్)' వేదికగా తన అభిప్రాయాలను పంచుకు న్నారు. ఫాస్టాగ్ వార్షిక పాస్‌లను ప్రవేశ పెట్టాలన్న ప్రయాణికుల చిరకాల డిమాండ్‌కు ఈ నిర్ణయంతో సరైన పరిష్కా రం లభించిందని పవన్ పేర్కొన్నారు. టోల్ చెల్లింపుల ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన - మిగతా 2లో..

## కేసీఆర్, జగన్
# నా ఫోన్ ట్యాప్ చేయించారు

- రేవంత్, చంద్రబాబు విచారణను వేగవంతం చేయాలి: షర్మిల
- తన వ్యక్తిగత సంభాషణలు దొంగచాటుగా విన్నారన్న షర్మిల
- ఇది వ్యక్తిగత గోప్యతకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం
- ఇంతటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడతారా అని ప్రశ్న



అమరావతి - సూర్యవాస్తవం, జూన్ 18

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ లపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను ట్యాప్ చేశారని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆమె మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ, "ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా?" అంటూ వైఎస్ జగన్‌ను ఉద్దేశించి తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. గత ప్రభుత్వాల హయాంలో తన ఫోన్‌ను నిరంతరం ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. కేవలం రాజకీయ ప్రత్యర్థి అయినందుకే తన వ్యక్తిగత సంభాషణలను కూడా దొంగచాటుగా విన్నారని, ఇది వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే కాకుండా, ప్రజాస్వామ్య - మిగతా 2లో..



# "వై నాట్ 175" నినాదమే కొంపముంచింది..

- ఆ ఆత్మహత్యకు జగన్ పరోక్షంగా కారణం: వర్ల రామయ్య
- వైసీపీ కార్యకర్త నాగమల్లేశ్వరరావు మృతికి జగనే కారణమన్న వర్ల రామయ్య
- జగన్ ఆపద్ధర్మ సీఎంగా ఉన్నప్పుడే ఘటన జరిగిందని స్పష్టం
- జగన్ ఓదార్పు యాత్రపైనా విమర్శలు

2లో

# పోలీసు వేధింపులతోనే ఆత్మహత్య

- కూటమి గెలిచాక వారిని ఊరు విడిచి వెళ్లిపోమన్నారు
- పల్నాడు జిల్లా రెంటపాళ్లలో మాజీ సీఎం జగన్ పర్యటన
- ఆత్మహత్య చేసుకున్న ఉపసర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి పరామర్శ
- ఏపీలో అభివృద్ధి, సంక్షేమం లేవని, 'రెడ్ బుక్ రాజ్యాంగం' నడుస్తోందని విమర్శ
- నాగమల్లేశ్వరరావును బెదిరించిన సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



పల్నాడు - సూర్యవాస్తవం, జూన్ 18

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామానికి చెందిన కోర్లకుంట వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే దీనికి నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన రెంటపాళ్లలో పర్యటించి, ఆత్మహత్యకు పాల్పడిన నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకుముందు నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు.

"పోలీసు వేధింపులతోనే ఆత్మహత్య"

గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున రెంటపాళ్ల ఉపసర్పంచ్‌గా ఉన్న - మిగతా 2లో..



## ఆయిల్ పామ్‌కు
# ప్రోత్సాహం

- మంత్రి నాదెండ్ల మనోహర్
- ఏలూరు జిల్లాలో 15 వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం
- పెదవేగి ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రంలో మంత్రి సమీక్ష
- రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు
- గత సర్కారు రూ.54 కోట్ల సబ్సిడీ బకాయిలు పెట్టిందన్న మంత్రి
- ఆయిల్ పామ్ సాగులో ఏపీని అగ్రగామిగా నిలుపుతామని వెల్లడి

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధికి సహకరించండి

(మొదటిపేజీ తరువాయి)

దానిమ్మ, డేట్స్ వంటి పండ్ల తోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే, పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలని లోకేశ్ కోరారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతి ట్రిపుల్ ఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి తాను ఏపీకి వస్తున్నట్లు తెలిపారు. జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నానని పాశ్వాన్ చెప్పారు.

లోకేశ్‌ను కూడా ఆహ్వానించిన మంత్రి పాశ్వాన్.. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దామన్నారు. అన్నదాతలకు మేలు చేసేందుకు మోదీజీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. 'యువగళం' పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని లోకేశ్... చిరాగ్ పాశ్వాన్ కు అందించారు.

# అమిత్ షాతో మంత్రి లోకేశ్ భేటీ



**న్యూఢిల్లీ- సూర్యవాస్తవం, జూన్ 18:** ఏపీ మంత్రి నారా లోకేశ్ బుధవారం ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ భేటీ దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. రాష్ట్రానికి సంబంధించిన అనేక కీలకమైన అంశాలపై వీరిద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను లోకేశ్ వివరించారు. ఈనెల 21న విశాఖలో ప్రధాని మోదీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేశ్‌ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు సుదీర్ఘ పాలన అనుభవం ఏపీని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు. ఈ సమావేశం అనంతరం లోకేశ్ మరికొందరు కేంద్ర మంత్రులను కూడా కలవనున్నట్లు సమాచారం. కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, అర్జున్‌రామ్ మేఘ్వాల్‌ను ఆయన కలవనున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా లోకేశ్ బుధవారం ఉదయం భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తో కూడా మర్యాదపూర్వకంగా భేటీ అయిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# "వై నాట్ 175" నినాదమే కొంపముంచింది..

- ఆ ఆత్మహత్యకు జగన్ పరోక్షంగా కారణం: వర్ల రామయ్య
- వైసీపీ కార్యకర్త నాగమల్లేశ్వరరావు మృతికి జగనే కారణం
- "వై నాట్ 175" నినాదంతో కార్యకర్త ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపణ
- బెట్టింగుల్లో నష్టపోయి నాగమల్లేశ్వరరావు మృతి చెందారని వెల్లడి
- జగన్ ఆపద్ధర్మ సీఎంగా ఉన్నప్పుడే ఘటన జరిగిందని స్పష్టం
- జగన్ ఓదార్పు యాత్రపైనా వర్ల రామయ్య విమర్శలు

**అమరావతి - సూర్యవాస్తవం, జూన్ 18**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాగమల్లేశ్వరరావు మృతికి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పరోక్షంగా కారణమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వర్ల రామయ్య సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత నాగమల్లేశ్వరరావు మరణించారని, ఆ సమయంలో జగనే ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్నారని ఆయన గుర్తుచేశారు. టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య మాట్లాడుతూ, "వై నాట్ 175 అంటూ జగన్ పదేపదే చేసిన నినాదం వైసీపీ కార్యకర్తల మనసుల్లో బలంగా నాటుకుపోయింది. మనమే అధికారంలోకి వస్తున్నామని ఆయన నమ్మబలికారు" అని అన్నారు. నాగమల్లేశ్వరరావును "బెట్టింగ్ కింగ్"గా అభివర్ణించిన రామయ్య, జగన్ గెలుస్తాడనే నమ్మకంతో ఆయన పెద్ద మొత్తంలో బెట్టింగ్‌లు కాసినట్లు తెలిపారు. "వైసీపీ గెలుస్తుందని ఆయన భారీగా పందెం వేశారు. అంతేకాకుండా, ఇతర గ్రామాల నుంచి కూడా బెట్టింగ్‌కు సంబంధించిన లక్షలాది రూపాయలు ఆయన వద్దకు చేరాయి. వాటిని కూడా మళ్ళీ బెట్టింగ్‌లో పెట్టారు. 'వై నాట్ 175' అని జగన్ చెప్పిన మాటతో ఆ వైసీపీ క్రియాశీలక కార్యకర్త కొంప మునిగింది. పరోక్షంగా జగనే ఆయనను ఆత్మహత్యకు పురిగొల్పారు. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత నాగమల్లేశ్వరరావుపై ఒత్తిడి పెరిగిందని రామయ్య వివరించారు. "చంద్రబాబు నాయుడు జూన్ 12న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కానీ అప్పటి వరకు జగన్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఆయన ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయారు. ఆనాటి ప్రభుత్వ ఒత్తిడి వల్లే ఆయన మరణించారని చెబుతున్నారు. ఆ ప్రభుత్వం ఏదో కాదు, అప్పటికి చంద్రబాబు ఇంకా ముఖ్యమంత్రి కాలేదు. మీరే (జగన్) ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్నారు" అని వర్ల రామయ్య స్పష్టం చేశారు.జగన్ చేపట్టే ఓదార్పు యాత్రల గురించి ప్రస్తావిస్తూ, "జగన్ ఓదార్పు యాత్ర అంటే ప్రజలు భయపడుతున్నారు. నాగమల్లేశ్వరరావు చనిపోయిన రోజే ఓదార్పు యాత్ర ఎందుకు చేయలేదు?" అని వర్ల రామయ్య ప్రశ్నించారు. ఈ ఘటనపై జగన్ వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు. వాస్తవానికి చనిపోయిన వ్యక్తి గురించి మాట్లాడవద్దని, కానీ నిజాలు చెప్పక తప్పడం లేదని అన్నారు. నేరం చేసిన వారిని జగన్ ఎందుకు అక్కున చేర్చుకుంటున్నారని ప్రశ్నించారు.

# ఆయిల్ ఫామ్‌కు ప్రోత్సాహం

- మంత్రి నాదెండ్ల మనోహర్
- ఏలూరు జిల్లాలో 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం
- పెదవేగి ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రంలో మంత్రి మనోహర్ సమీక్ష
- రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు
- గత సర్కారు రూ.54 కోట్ల సబ్సిడీ బకాయిలు పెట్టిందన్న మంత్రి
- ఆయిల్ ఫామ్ సాగులో ఏపీని అగ్రగామిగా నిలుపుతామని వెల్లడి

**అమరావతి - సూర్యవాస్తవం, జూన్ 18**

ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ ఏడాది జిల్లాలో 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంటను విస్తరించడమే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బుధవారం ఆయన పెదవేగిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని (ఐఐఓపీఆర్) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు, ఆయిల్ ఫామ్ కంపెనీల ప్రాసెసర్లతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలపై ప్రధానంగా చర్చించారు. అధిక దిగుబడినిచ్చే నూతన వంగడాలు, కోకో వంటి అంతర పంటల సాగుపై అవగాహన, డెల్టా భూముల్లో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడం, వరి, పొగాకు వంటి సంప్రదాయ పంటల నుంచి ఆయిల్ ఫామ్ వైపు పంటల వైవిధ్యీకరణ, ఆయిల్ ఫామ్ సాగులో యాంత్రీకరణను ప్రోత్సహించడం వంటి కీలక అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పెదవేగిలోని ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నతమైన స్థానంలో ఉందని ప్రశంసించారు. ఈ కేంద్రం ద్వారా అనేకంమంది రైతులకు, ఆయిల్ ఫామ్ ప్రాసెసర్లకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందన్నారు. సుమారు 29 మంది శాస్త్రవేత్తలు ఇక్కడ పనిచేస్తున్నారని, 250 ఎకరాల విస్తీర్ణంలో చక్కటి మౌలిక సదుపాయాలతో ఆయిల్ ఫామ్ పంట పరిశోధన, టిష్యూకల్చర్ వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. రైతులకు అధిక దిగుబడులు అందించే ప్రక్రియలను, వివిధ పరిశోధనల గురించి సంస్థ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల సురేష్ లోతుగా వివరించారని మంత్రి తెలిపారు. ప్రధానంగా ఐదు కంపెనీల ప్రతినిధులు, శాస్త్రవేత్తలతో ఆయిల్ ఫామ్ పంట సాగుపై సుదీర్ఘంగా చర్చించామని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా దృష్టి సారించామని అన్నారు. అభివృద్ధిలో జిల్లాను ప్రస్తుతమున్న 5వ స్థానం నుంచి 3వ స్థానానికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. జీడీపీ వృద్ధికి ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంటను మరింత విస్తరించాలని, రైతులను ప్రోత్సహించే విషయంపై ముఖ్యమంత్రి సమక్షంలో పలుమార్లు చర్చించినట్లు వెల్లడించారు. ఈ ఏడాది ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని 5 వేల హెక్టార్ల నుంచి 15 వేల హెక్టార్లకు పెంచినట్లు ప్రకటించారు.

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆయిల్ ఫామ్ పంట సాగులో ఉన్న సమస్యలను వివరించారని, డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు మంత్రి తెలిపారు. పంటసాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో, క్షేత్రస్థాయిలో వాస్తవ సమాచారం పంచుకోవడంలో కొంత జాప్యం జరుగుతోందని గుర్తించామన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో ఒక పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రైతు సహాయ కేంద్రాల సిబ్బంది, హార్టికల్చర్ ఫీల్డ్ విస్తరణాధికారులు, ఐదు ప్రధాన కంపెనీల ప్రతినిధులకు పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోధన కేంద్రం సహకారంతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ప్రతినెలా సమావేశమై సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పురుగుల నివారణకు వాడాల్సిన ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వం ఆయిల్ ఫామ్ రైతులకు ఒక్క రూపాయి కూడా సబ్సిడీ ఇవ్వకుండా మోసం చేసిందని, అలాగే ఆయిల్ ప్రొడ్యూసర్లను కూడా మోసం చేసి సుమారు రూ. 54 కోట్లు బకాయిలు పెట్టిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, ప్రభుత్వం తరపున ఎంతవరకు ఆదుకోగలమో పరిశీలిస్తామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు, రైతులు కష్టపడి తెచ్చుకున్న మొక్కలకు సంబంధించి అందించాల్సిన సబ్సిడీలో ఎటువంటి జాప్యం లేకుండా నూటికి నూరు శాతం కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తే డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ సాగును విస్తరించుకోవచ్చని, ఇతర జిల్లాల్లోని రైతులను కూడా ప్రోత్సహించడానికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు. 2027 వరకు ఉన్న జాతీయ ఆయిల్ మిషన్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫామ్ సాగులో దేశంలో సింహభాగంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన సబ్సిడీలను, ప్రోత్సాహక విధానాలను అందిపుచ్చుకుని మన ప్రాంతంలో మెరుగైన ఆయిల్ ఫామ్ సాగును తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ, జిల్లాలోని పెదపాడు తదితర డెల్టా ప్రాంతాల్లో వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలని మంత్రిని కోరారు. ఈ ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు మంచి డిమాండ్ ఉందని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

# కేసీఆర్, జగన్ నా ఫోన్ ట్యాప్ చేయించారు

(మొదటిపేజీ తరువాయి)

విలువలకు కూడా విఘాతమని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ ఫోన్ ట్యాపింగ్ తతంగం నడిచిందని షర్మిల ఆరోపించారు. "ఒక మహిళ అని కూడా చూడకుండా, ఒక రాజకీయ నాయకురాలిగా నా కార్యకలాపాలను అడ్డుకోవడానికి, నా వ్యూహాలను తెలుసుకోవడానికి ఇంత నీచమైన చర్యలకు పాల్పడ్డారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఆమె దుయ్యబట్టారు.

ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యంలో ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని అన్నారు. అధికారంలో ఉన్నవారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రత్యర్థులపై నిఘా పెట్టడం, వారి సంభాషణలను రహస్యంగా వినడం వంటివి చట్టవ్యతిరేకమని, నైతికంగా కూడా తప్పని ఆమె స్పష్టం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్రమైన విచారణ జరిపించాలని, ఇందులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆమె హితవు పలికారు. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను, గోప్యతను కాపాడటంలో ప్రభుత్వాలు విఫలమైతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆమె హెచ్చరించారు. గతంలో వైవీ సుబ్బారెడ్డి సైతం ట్యాపింగ్ విషయాన్ని ధ్రువీకరించి, ఓ ఆడియోను తనకు వినిపించారని షర్మిల వెల్లడించారు. తెలంగాణలో తనను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకే కేసీఆర్, జగన్ కలిసి ఈ కుట్ర పన్నారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ఘటనపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు తక్షణం విచారణను వేగవంతం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కేసీఆర్ కోసం జగన్ తనను రాజకీయంగా అణచివేయాలని చూశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. విచారణకు ఎప్పుడు పిలిచినా తాను హాజరవుతానని స్పష్టం చేశారు.

# దేశంలో మళ్లీ కరోనా అలజడి..

(మొదటిపేజీ తరువాయి)

ఈ కొత్త ఉపరకాలను గుర్తించినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాలు వ్యాక్సిన్‌ల సామర్థ్యాన్ని అంచనా వేయడంలో ఉపయోగపడతాయని వారు తెలిపారు.

దేశవ్యాప్తంగా నమోదవుతున్న కరోనా కేసుల నమూనాలను విశ్లేషించినప్పుడు ఒమిక్రాన్‌కు చెందిన నాలుగు ఉపరకాలు వెలుగులోకి వచ్చినట్లు ఎన్ఐవీ-పుణె డైరెక్టర్ డాక్టర్ నవీన్ కుమార్ వివరించారు. "మేము వీటిని ఎల్ఎఫ్.7, ఎక్స్ఎఫ్‌జీ, జేఎన్.1.16, ఎన్‌బీ.1.8.1 వేరియంట్లుగా గుర్తించాం. మొదట్లో జేఎన్.1.16 వేరియంట్ వల్ల కేసులు పెరిగినా, ఈ ఏడాది మే నెల నుంచి ఎక్స్ఎఫ్‌జీ వేరియంట్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఎల్ఎఫ్.7, ఎల్‌పీ.81.2 అనే రెండు వేరియంట్లు కలిసి ఎక్స్ఎఫ్‌జీగా రూపాంతరం చెందాయి" అని డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. కొత్త వేరియంట్లను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి జన్యుక్రమాన్ని విశ్లేషించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందని ఆయన చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్ రెండో వారం నుంచి దేశంలో కరోనా కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6,483 కొవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటివరకు కరోనా కారణంగా 113 మంది మరణించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా కేరళలో కొవిడ్ ప్రభావం ఎక్కువగా ఉండగా, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల్లో కూడా వైరస్ వ్యాప్తి అధికంగానే ఉంది. అయితే, ప్రస్తుతానికి ఇన్ఫెక్షన్ తీవ్రత తక్కువగానే ఉందని, బాధితులు ఎక్కువగా ఇళ్లలోనే ఉంటూ అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. వ్యాధి లక్షణాలు స్వల్పంగా ఉండటంతో ఆసుపత్రులలో చేరేవారి సంఖ్య తక్కువగానే ఉందని తెలుస్తోంది. అయినప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# పోలీసు వేధింపులతోనే ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

నాగమల్లేశ్వరరావుపై తెలుగుదేశం, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేశారని జగన్ ఆరోపించారు. ఆ ఆరోపణలతో పోలీసులు ఆయనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి తీవ్రంగా అవమానించారని అన్నారు. ఎన్నికల్లో కూటమికి అనుకూల ఫలితాలు వచ్చిన తర్వాత నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడులు చేసి, ఊరు విడిచి వెళ్లిపోవాలని, లేకపోతే రౌడీ షీట్ తెరుస్తామని స్వయంగా సీఐ బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు.

"జూన్ 5వ తేదీ రాత్రి పోలీసులు నాగమల్లేశ్వరరావును వదిలిపెట్టగా, ఆయన నేరుగా గుంటూరులోని తన సోదరుడి ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి తన తండ్రి వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి, పోలీసులు తనను బెదిరించిన తీరును వివరించారు. పోలీసుల వేధింపుల వల్లే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. తండ్రి ఎంత ప్రయత్నించినా కుమారుడిని కాపాడుకోలేకపోయారు" అని జగన్ ఆవేదనగా చెప్పారు.

**"రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది"**

రాష్ట్రంలో అభివృద్ధి గానీ, సంక్షేమం గానీ కనిపించడం లేదని, కేవలం 'రెడ్ బుక్ రాజ్యాంగం' మాత్రమే అమలవుతోందని జగన్ విమర్శించారు. "రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయనడానికి ఈ ఆంక్షలే నిదర్శనం. ఎన్నికల ఫలితాల సమయంలో తమకు అనుకూలమైన పోలీసు అధికారులను నియమించుకుని, కూటమిని గెలిపించుకోవడానికి అనేక అన్యాయాలకు పాల్పడ్డారు. ఈ విషయం ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసు" అని అన్నారు.

నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఆయన తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. "నాగమల్లేశ్వరరావును బెదిరించిన ఆ సీఐపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? భార్య, కుమార్తె ఉన్న నాగమల్లేశ్వరరావు కుటుంబానికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? ఘటన జరిగి ఏడాది గడిచినా ఆ కుటుంబం ఇంకా శోకంలోనే ఉంది" అని జగన్ ప్రశ్నించారు. ఇదే నియోజకవర్గంలో లక్ష్మీనారాయణ అనే మరో వైఎస్సార్‌సీపీ కార్యకర్త కూడా పోలీసుల వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడని, ప్రస్తుతం ఆయన చావుబతుకుల మధ్య ఉన్నాడని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో గేమ్ ఛేంజర్

(మొదటిపేజీ తరువాయి)

యజమానులకు ఈ కొత్త విధానం ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "రూ.3000 వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థికంగా ఉపశమనం కలగడమే కాకుండా, దేశవ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, ఎలాంటి వివాదాలకు తావులేని విధంగా హైవే ప్రయాణం సాధ్యమవుతుంది" అని జనసేనాని పేర్కొన్నారు. ముఖ్యంగా టోల్ ప్లాజాల సమీపంలో నివసిస్తూ, తరచూ ప్రయాణించే వారికి ఈ విధానం వల్ల సమయంతో పాటు ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వానికి ప్రజాపాలన పట్ల ఉన్న నిబద్ధతకు నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర్ణయం ఒక నిదర్శనమని పవన్ కొనియాడారు. కాగా, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.3000 చెల్లించి ఈ పాస్‌ను పొందవచ్చని ఆయన 'ఎక్స్ (ట్విట్టర్)' లో వెల్లడించారు. గడ్కరీ చేసిన ఈ పోస్టును రీట్వీట్ చేస్తూ పవన్ కల్యాణ్ పైవిధంగా స్పందించారు. అయితే, ప్రస్తుతం కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణిజ్యేతర వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తిస్థాయి మార్గదర్శకాలు, వర్తించే నిబంధనలు ఇంకా వెలువడాల్సి ఉంది.

# సంపాదకీయం

## రివర్స్ కౌంటర్ లో చైనా

శేషాచలం అడవుల్లోని ఎర్రచందనం ఎలాగో, ఆంధ్రా ఒడిశా బోర్డర్ విశాఖ ప్రాంతంలో పండే గంజాయి ఎలాగో.. చైనా భూభాగంలోని అరుదైన లోహాలు కూడా అలాగ. అలాంటి అరుదైన చైనా లోహాల ఎగుమతులు ఆగిపోతే. అదే ప్రస్తుతం ఈ ప్రపంచాన్ని ఆందోళన పరుస్తోంది. ఎర్త్ మేగ్నట్ ఎగుమతులపై చైనా ఆంక్షలు. అరుదైన ఎర్త్ మాగ్నెట్ ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. దీంతో ఒక సప్లయ్ చైన్ కి అంతరాయం కలుగుతోంది. ఈ ఆంక్షల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ రంగంలోని పలు కీలక పరిశ్రమలను ఇవి ప్రభావితం చేసేలా తెలుస్తోంది. అమెరికా, భారత్, జపాన్ వంటి దేశాల్లో ఈ అరుదైన లోహాలపై ఆధారపడి నడుస్తున్న పరిశ్రమలు చాలానే ఉన్నాయి. ఇప్పుడీ లోహాల సరఫరా నిలిచి పోతే పరిస్థితి ఏంటన్నది ఎవ్వరికీ అర్థం కావడం లేదు. వీటి ప్రత్యామ్నయ మార్గాల అన్వేషణ జరుగుతోంది. కానీ అది అంత తేలిగ్గా సాధ్యపడుతుందా? ప్రపంచ దేశాలన్నిటికీ ఈ అరుదైన లోహం 90 శాతం మేర సప్లయ్ అవుతోంది చైనా నుంచే. కార్లు, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్, వెపన్స్ తయారీ వరకూ అన్ని కంపెనీలకూ చైనా సరఫరా చేసే ఈ అరుదైన లోహమే దిక్కు. అందుకే భారత్ లో వాహన ప్రియులను ఆకట్టుకుంటోన్న స్విఫ్ట్ ప్రొడక్షన్ ఆపేస్తున్నామంటోంది సుజుకి.. స్పెషల్ లైసెన్స్ ఉన్న కంపెనీలకే ఎగుమతులు. ఇకపై స్పెషల్ లైసెన్స్ ఉన్న కంపెనీలకు మాత్రమే ఎగుమతులు చేసేలా చైనా ప్లాన్ చేస్తోంది. కొత్త విధానం రూపొందించే వరకూ ఈ మేగ్నెట్ల ఎగుమతి నిలిపేసింది డ్రాగన్ దేశం. ఏప్రిల్ 2 నుంచే ఈ నిషేధం అమల్లో ఉందని అంటోంది న్యూయార్క్ టైమ్స్. ఇప్పటికే చైనాలోని అనేక పోర్టుల దగ్గర ఈ ముడి పదార్థాల షిప్మెంట్లు ఆగిపోయినట్టు తెలుస్తోంది. చైనా ఈ లోహాలు, మేగ్నెట్లను ఆపేస్తే.. అమెరికాలోని చాలా కంపెనీలకు కష్టకాలం తప్పదు. అమెరికన్ డిఫెన్స్ మినిస్ట్రీతో కాంట్రాక్టులు కుదుర్చుకుని వెపన్స్ తయారు చేస్తోన్న లాఖీడ్ మార్టిన్ తో పాటు టెస్లా, యాపిల్ వంటి కంపెనీలపై నా తీవ్ర ప్రభావం చూపుతుంది. లాఖీడ్ మార్టిన్ తో పాటు టెస్లా, యాపిల్ పై తీవ్ర ప్రభావం. భూమిలోంచి తవ్వి తీసే అరుదైన మూలకాలు, లోహాలతో పాటు మాగ్నెట్ల ఉత్పత్తిలో చైనా ఎప్పటి నుంచో ఫస్ట్ ప్లేస్ లో ఉంటోంది. ఇక్కడి నుంచే వివిధ రంగాలకు అవసరమయ్యే లోహాలు సరఫరా అవుతున్నాయి. మయన్మార్, లావోస్ నుంచి కూడా ఇవి సరఫరా అవుతున్నా.. ఆ సప్లై చైన్ లోనూ చైనా పాత్ర ఎంతో కీలకం. దీంతో ఈ అరుదైన మూలకాలు, లోహాల కోసం ప్రపంచ దేశాలన్నీ డ్రాగన్ కంట్రీపై ఆధారపడక తప్పని స్థితి. చైనా నుంచి 17 అరుదైన మూలకాల సరఫరా. చైనా నుంచి సప్లై జరిగే 17 అరుదైన మూలకాలను ఎలక్ట్రిక్ కార్లు, మోటార్లు, డ్రోన్లు, రోబోలు, జెట్ ఇంజిన్లు, లేజర్ పరికరాలు, కార్ల హెడ్ లైట్లు, స్పార్క్ ప్లగ్ లు, కెపాసిటర్లు, కంప్యూటర్ చిప్ లు, ఏఐ సర్వర్లు, స్మార్ట్ ఫోన్ల తయారీలోనూ ఈ లోహాలు, మూలకాలతో పాటు మేగ్నెట్లను వాడుతుంటారు. సమారియం, గాడోలినియం, టెర్బియం డిస్ప్రోసియం. చైనా సప్లై చేసే ఈ లోహాల్లో సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, ఎట్రియం వంటి కీలక మూలకాల ఎగుమతులు ఎప్పుడు నిలిచిపోతాయో.. ఎన్నో రంగాలకిది భారీగా షాకిచ్చేలా తెలుస్తోంది. అమెరికాలో ఒకే ఒక్క అరుదైన లోహాల గని. అమెరికాలో కూడా ఇలాంటి లోహాల గనులున్నాయి. కానీ అది ఒకే ఒక్కటిగా ఉంది. దాన్నుంచి తీసే ముడి సరుకులు.. అక్కడి అవసరాలను తీర్చేలా లేదు. అందుకే ఇంత యద్ధంలోనూ ఉక్రెయిన్ తో యూఎస్ భారీ మినరల్ డీల్ కుదుర్చుకుంది. ఉక్రెయిన్ కాబట్టి దానికంటూ నాటో బలగాలతో పనుంది కాబట్టి.. ఒప్పుకుంది. అదే చైనాకు అలాంటి అవసరమే లేదు. మరి డ్రాగన్ని ఎలా దారికి తేవాన్నది అతి పెద్ద టాస్క్ గా మారింది ట్రంప్ సర్కార్ కి. ఇరవై నాలుగు గంటలూ ఇతర దేశాలపై ఆధారపడ్డమేనా? అంత పెద్ద అమెరికా భూభాగంలో అరుదైన ఖనిజాలు ఎందుకు లేవు? ఉన్నా వాటి తవ్వకాలకు అక్కడొస్తున్న తలనొప్పులేంటి? ఇరవై నాలుగు గంటలూ ఇతర దేశాలపై ఆధారపడ్డమేనా? ఇటు సర్వీస్ పరంగా చూస్తే భారత్, ప్రొడక్షన్ పరంగా చూస్తే చైనా, చాకిరీ పరంగా చూస్తూ ఆఫ్రికా, ఫుడ్డు పరంగా చూస్తే మెక్సికో.. మార్కెట్ పరంగా చూస్తే రకరకాల దేశాలు.. ఏంటీ అమెరికా దుస్థితి? అమెరికా చైనా గొడవ ఈనాటిది కాదు. కేవలం ట్రంపు సుంకాలే కారణం కాదు. అధునాతన చిప్ ల అమ్మకాలను నిషేధించేలా గత బైడెన్ గవర్నమెంట్ లోనూ డెసిషన్ తీస్కుంది చైనా. గాలియం, జెర్మేనియం, యాంటీమోని వంటి సూపర్ హార్డ్ ఖనిజాల అమ్మకాలపై నిషేధం విధించింది డ్రాగన్ కంట్రీ. అరుదైన లోహాలకు రక్షణ రంగానికి లింకు. ఇప్పుడు చైనా లోహాల నిలిపివేత ద్వారా వచ్చే చిక్కేంటంటే.. రక్షణ రంగంలో వీటి పాత్ర పెద్ద ఎత్తున ఉంటుంది. ఆయుధ తయారీలో ఈ లోహాలనే వాడాల్సి ఉంటుంది. మరి అమెరికాలో ఇలాంటి అరుదైన లోహాలుండవా? అని చూస్తే.. ఉంటాయి కానీ.. ఇక్కడి చట్టాలు, ప్రభుత్వ విధానాల కారణంగా తవ్వకాలు కష్టతరం అవుతోంది. ఇదే అదనుగా భావించిన చైనా చెలరేగిపోతోంది. అంత పెద్ద అమెరికాను అన్నిటికీ తనపై ఆధారపడేలా చేసి ఆడిస్తోంది. దీన్నే కట్టడి చేయాలంటారు ట్రంప్. కానీ అది చూస్తే ఏదో ఒక విధంగా సాధ్యం కాని దుస్థితి. ఎన్నో విషయాల్లో అతి పెద్ద డిపెండెంట్. ప్రపంచ ఖనిజ ఉత్పత్తిలో.. చైనా ఆధిపత్యానికి గండి కొట్టాలంటే.. గనుల తవ్వకాల్లో ఆదేశ విధానాలను పునః పరిశీలించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ అమెరికా ఎన్నో విషయాల్లో అతి పెద్ద డిపెండెంట్. అక్కడేదీ ఒరిజినల్ అమెరికన్ మేడ్ ఉండదు. పెట్రోల్ నుంచి పిన్నీసు వరకూ ప్రతిదీ ఇతరులపై ఆధారపడక తప్పదు. దీంతో సర్వీస్ సెక్టార్లో భారత్, ప్రొడక్షన్లో చైనాను మించి పోవడం ఈ దేశానికి సాధ్య పడటం లేదు. దానికి తోడు ఇక్కడి ఖనిజ వనరులను తవ్వడానికి అనుమతించదు అమెరికన్ అధికార యంత్రాంగం. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం చైనా ప్రస్తుతం అమెరికా జర్మేనియం అవసరాల్లో 54 శాతం మేర అందిస్తుంది. ఇక సెమికండక్టర్లలో వాడే గాలియంను 1987 నుంచి యూఎస్ లో తవ్వడం లేదు. జపాన్, జర్మనీ, చైనా నుంచి దిగుమతి చేసుకుంటోంది. చిన్నమొత్తంలో ఇక్కడ ఖనిజ లోహాలున్నా వాటిని కావాలనే తవ్వనివ్వడం లేదు. పర్యావరణ పరంగా మన దేశం బాగుండాలన్న కోణంలో అన్నిటికీ ఇతరుల మీద ఆధారపడ్డమే అధికం. పర్యావరణ పరంగా అనేక ఆంక్షలు విధించే అమెరికా. బేసిగ్గా అమెరికన్ సైకాలజీ ఎలాంటిదంటే.. ఆ దేశ పౌరులకు అన్నీ సమయానికి అందజేయడమే. ఇదే ఆ దేశ పరిపాలన ముఖ్య ఉద్దేశం. అందుకే యూఎస్ తన దగ్గరున్న ఆయుధాలతో పెద్దన్న పాత్ర పోషిస్తూ.. నయానా భయానా ఇతర దేశాల నుంచి తమకు కావల్సిన అవసరాలను తీర్చుకుంటుంది. ఇంపోర్ట్ పైనే ఎక్కువ ఫోకస్ పెడుతుంది. ఒక రకంగా చెబితే.. తమ దేశం మాత్రం పర్యావరణ పరంగా పుష్కలంగా ఉండాలి. తమకు కావల్సిన వస్తువులు ఇతర దేశాలు ఏమై పోయినా.. తవ్వేసి.. లాక్కోవాలి. ఇదే బేసిక్ అమెరికన్ థియరీ. వెస్ట్ వర్జీనియాలోని పాత బొగ్గు గని, నార్త్ డకోటాలోని లిగ్నైట్ గని.. అప్పటికీ అమెరికాలో కొన్ని సంస్థలు.. ఖనిజాలను వెలికితీసే మార్గాలను అన్వేషిస్తున్నాయి. ఉదాహరణకు వెస్ట్ వర్జీనియాలోని పాత బొగ్గు గని, నార్త్ డకోటాలోని లిగ్నైట్ వంటి మూలకాలను తవ్వడానికి ట్రై చేస్తున్నారు. ఇడాహోలో యాంటిమోనీ గనిని సైతం ఇలాగే తవ్వే యత్నం చేస్తున్నారు. ఇందుకుగానూ రక్షణ శాఖ నుంచి 5 లక్షల డాలర్ల గ్రాంటును తీసుకుందీ కంపెనీ. ప్రస్తుతం ఈ యాంటిమోనీ సరఫరా.. 90 శాతం వరకూ చైనా, రష్యా, తజకిస్తాన్ దేశాల నుంచే జరుగుతోంది. తవ్వకాలు తిరిగి ప్రారంభించిన అమెరికా. చైనాను ఎలాగైనా సరే దారికి తేవడంలో భాగంగా ట్రంప్ రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో అది బెడిసి కొడుతోంది. ట్రంప్ డెసిషన్స్ కారణంగా.. మస్క్ లాంటి అమెరికన్ బిజినెస్ మెన్ కి తీవ్ర ఇబ్బందికరంగా మారుతోంది. ఏ విభాగంలో చూసినా అమెరికా కన్నా బలమైన దేశం చైనానే. ఇటు జనాభా పరంగా, అటు ఆర్ధికంగా, ఖనిజాల పరంగా.. చైనాను ఢీ కొట్టి ముందుకెళ్లడం యూఎస్ కి సాధ్యం కాదు. కానీ అమెరికన్ బ్లడ్ గ్రూప్ లో అలా తలొంచుకుని కూర్చోవడమే తెలీదు. ఏదో ఒక రకంగా దారికి తెచ్చుకోవడంలో అనుక్షణం పావులు కదుపుతూనే ఉంటుంది యూఎస్ అడ్మినిస్ట్రేషన్. ఇక్కడ ట్రంప్, బైడెన్ తేడా లేదు. అధ్యక్షుడు ఎవరైనా.. సరే ఇదే తరహా పాలన కొనసాగుతుంది. అదంత తేలిగ్గా ఒప్పుకోని అమెరికా. ఇరుగు పొరుగున ఉన్న కెనెడా, మెక్సికోలతోనే యూఎస్ ఎడమొహం పెడమొహంగా ఉంటోంది. 25 శాతం సుంకాల దెబ్బకు కెనడియన్లు అమెరికాలో అడుగు పెట్టకూడదంటూ ఒట్టేసుకున్నారు. దీంతో అమెరికన్ టూరిజం పడకేసింది. మెక్సికన్లు దేశంలోకి చొరబడకుండా ఉండేలా.. గోడ కడతానంటారు ట్రంప్. ఒక వేళ అలాంటిదే జరిగితే అమెరికాలోని పారిశుధ్యం ముక్కు పుటాలను అదరగొడుతుంది. అంతేనా రుచికరమైన వంటలకు కూడా అలమటించాల్సి వస్తుంది. ఒక పక్క చూస్తే మేక్ అమెరికా గ్రేట్ అగైన్ అంటోన్న ట్రంప్ ఉద్దేశమేంటి? ఇతరులను తమ దేశానికి రానివ్వకుండా చేసి.. వారు చేసే పనులు స్థానిక అమెరికన్లు దక్కించుకోవాలనే. కానీ ఇప్పటికే ప్రపంచ భోగాలన్నిటినీ అప్పనంగా అనుభవించిన అమెరికన్లు.. కాయకష్టం చేసి తమకు అవసరమయ్యే ఉత్పత్తుల తయారీ సాధ్యమయ్యే పనేనా? అన్నదొక ప్రశ్న. ఖనిజ యుద్ధంగా మారనున్న వాణిజ్య యుద్ధం. చైనాను ఎలాగైనా సరే బీట్ చేయాలని భావించింది యూఎస్.. ఆ దేశ ఆధిపత్యాన్ని సహించేది లేదంటూ తెగేసి చెబుతోంది.. యూరోపియన్ కంట్రీస్ తో కలసి ట్రంప్ చేస్తోన్న ఈ వాణిజ్య యుద్ధం ఇప్పుడు ఖనిజ యుద్ధంగానూ మారుతోంది.

## ఫోన్ ట్యాపింగ్..
# ఆంధ్రా నేతలనూ వదల్లేదు

**విజయవాడ - సూర్యవాస్తవం, జూన్ 18**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్పట్లో ఏపీ నేతల ఫోన్లో కూడా ట్యాప్ చేసినట్లు తాజాగా సమాచారం అందుతోంది. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసునకు సంబంధించి ఎస్ఐబి మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగు కేసులో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫోన్లను సైతం అప్పట్లో ట్యాపింగ్ చేసినట్లు తెలియడం సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు కొత్త మలుపునకు దారి తీసినట్లు అయ్యింది. అప్పట్లో కెసిఆర్ తో జగన్మోహన్ రెడ్డికి ఉన్న స్నేహం కారణంగానే చంద్రబాబు, లోకేష్ ను అప్పటి తెలంగాణ సర్కార్ టార్గెట్ చేసుకున్నట్లు ప్రచారం సాగుతోంది.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఫోన్ ట్యాపింగు తెరపైకి వచ్చింది. అప్పట్లో కెసిఆర్ రాజకీయ ప్రత్యర్థులను వెంటాడారని.. అందులో కాంగ్రెస్ తో పాటు బిజెపి నేతలు బాధితులుగా మిగిలారన్న విమర్శలు ఉండేవి. ఈ నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ను ఏర్పాటు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావును అదుపులోకి తీసుకున్నారు. పూర్తి స్థాయిలో విచారణ జరపగా ఏపీలో టిడిపి నేతల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. విదేశాల నుంచి కొనుగోలు చేసిన ప్రత్యేక పరికరం ద్వారా వారి ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు సమాచారం.అప్పట్లో ఏపీలో జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండేవారు. తెలంగాణలో కెసిఆర్ ముఖ్య మంత్రిగా ఉండేవారు. వారిద్దరి ఉమ్మడి శత్రువు చంద్రబాబు. 2018లో తెలంగాణలో ఓడించేందుకు చంద్రబాబు ప్రయత్నించారని.. అందుకు రిటర్న్ గిఫ్ట్ తప్పదని హెచ్చరించారు కేసీఆర్. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి పరోక్ష సహకారం అందించి మరింత దగ్గరయ్యారు. అప్పటినుంచి చంద్రబాబును రాజకీయంగా దెబ్బ కొట్టాలని భావించారు ఇద్దరు నేతలు. ఈ క్రమంలో తెలంగాణ సర్కార్ ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడిందని.. చంద్రబాబుతో పాటు లోకేష్ ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తాజాగా విచారణలో మాజీ ఓఎస్డి వెల్లడించినట్లు తెలుస్తోంది. కేవలం జగన్మోహన్ రెడ్డికి రాజకీయ ప్రయోజనం చేకూర్చాలన్న ఉద్దేశంతో అప్పట్లో ఆ పనికి పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారంఅయితే ఒక్క టీడీపీ నాయకులే కాదు. కెసిఆర్ కు వ్యతిరేకంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీల నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ప్రచారంలో ఉంది. విచారణలో కూడా ఇదే అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. మాజీ ఓఎస్డి వాంగ్మూలంతో మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ వుచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే తెలంగాణలో ఫోన్ ట్యాపింగు ప్రకంపనలు ఏపీకి కూడా తాకాయి. మరి ఎటువైపునకు దారితీస్తాయో చూడాలి.



### నా ఫోన్ ట్యాప్ చేశారు

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఓ సంచలనం. గత సీఎం కేసీఆర్ ప్రతిపక్ష నేతలు, సినీ నటులుతోపాటు.. తనకు గిట్టని జడ్జీల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేయించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఏ1 గా ఉన్న ప్రభాకర్‌రావు ఇటీవలే హైదరాబాద్‌కు వచ్చారు. ఏసీబీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో ఏపీ పీసీసీ చీఫ్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ తనయ వైఎస్.షర్మిల బాంబు పేల్చారు. తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్త మలుపు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన ఫోన్లు కూడా ట్యాప్ చేయబడినట్లు సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఫోన్ ట్యాపింగ్ కార్యకలాపాల వెనుక ఎస్ఐబీ మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు బృందం ఉందని, ఈ విషయంలో గోప్యత కోసం కోడ్ భాషను ఉపయోగించినట్లు షర్మిల ఆరోపించారు. తాను ఎవరితో మాట్లాడుతున్నారన్న సమాచారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎప్పటికప్పుడు చేరవేయబడినట్లు ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయిఫోన్ ట్యాపింగ్ కార్యకలాపాలను గుర్తించిన వైఎస్ షర్మిల, తన గోప్యతను కాపాడుకోవడానికి వ్యక్తిగత ఫోన్లను మార్చినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు బృందం, షర్మిల ఫోన్ సంభాషణలను అత్యంత గోప్యంగా ట్యాప్ చేసినట్లు సమాచారం. ఈ కార్యకలాపాలను కనుగొన్న షర్మిల, తన సంభాషణలు రహస్యంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ విషయం ఆమె అనుచరుల ద్వారా ఒక పోలీసు అధికారి ద్వారా హెచ్చరికగా తెలిసినట్లు కూడా ఆమె పేర్కొన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2023 మధ్య జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కాలంలో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు, జర్నలిస్టులు, హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు సమాచారం. ప్రభాకర్ రావు నేతృత్వంలోని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) ఈ కార్యకలాపాలకు కేంద్రంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొనబడిన ప్రభాకర్ రావు, గతంలో అమెరికాకు వెళ్లిపోయి, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2025 జూన్ 9న హైదరాబాద్‌కు తిరిగి వచ్చి సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) విచారణకు హాజరయ్యారు.సిట్ విచారణలో ప్రభాకర్ రావు రాజకీయ నిఘా కోసం ప్రత్యేకంగా ఎస్వోటీ (స్పెషల్ ఆపరేషన్ టార్గెట్స్) విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు అంగీకరించినట్లు సమాచారం. ఈ విభాగం బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్న ప్రముఖుల ఫోన్లను 'మావోయిస్టు' ముసుగులో ట్యాప్ చేసినట్లు ఆయన విచారణలో తెలిపినట్లు వెల్లడైంది. ఈ కేసులో నిందితులైన ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, తిరుపతన్న, భుజంగరావు వంటి వారు ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు వాంగ్మూలం ఇచ్చారు. అయితే, ప్రభాకర్ రావు ఈ ఆదేశాలను ఖండిస్తూ, ఆదేశాలకు సంబంధించిన ఉత్తర్వుల కాపీలను చూపించాలని సిట్ అధికారులకు ఎదురు ప్రశ్నలు వేస్తున్నట్లు తెలుస్తోంది.షర్మిల ఆరోపణల ప్రకారం, తన ఫోన్ సంభాషణల సమాచారం జగన్‌కు చేరవేయబడినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, షర్మిల మధ్య రాజకీయ, వ్యక్తిగత విభేదాలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది. గతంలో షర్మిల, జగన్‌పై వైఎస్ ఆస్తులకు సంబంధించి కేసులు, వ్యక్తిగత ఆరోపణలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఆమె ఆరోపణలకు మరింత బలం చేకూర్చే అంశంగా కనిపిస్తోంది.సిట్ ఈ కేసులో దర్యాప్తును ముమ్మరం చేసింది. ప్రభాకర్ రావు సహా ఇతర నిందితుల సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, హార్డ్ డిస్కులను స్వాధీనం చేసుకుని, ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) ద్వారా డేటాను రికవరీ చేస్తోంది. ఈ రికవరీ డేటా ఆధారంగా హైకోర్టు న్యాయ మూర్తులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టుల ప్రొఫైల్స్‌ను రూపొందించి నిఘా పెట్టినట్లు వెల్లడైంది. ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి రావొచ్చని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. వైఎస్ షర్మిల ఫోన్లపై నిఘా ఆరోపణలు, జగన్‌కు సమాచారం చేరవేయబడిన అనుమానాలు ఈ కేసుకు కొత్త కోణాన్ని జోడించాయి. సిట్ దర్యాప్తు మరింత లోతుగా కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ కేసు రాజకీయ, చట్టపరమైన పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

# కేడర్ లో కన్ఫ్యూజన్



**ఏలూరు -సూర్యవాస్తవం, జూన్ 18**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాతికేళ్లు రాజకీయాలు చేయానికి ప్రజల్లోకి వచ్చారు. పార్టీ పెట్టారు. ఇప్పటికే పార్టీ పెట్టి పదేళ్లు దాటి పోయింది. తొలిసారి జనసేన అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. అయితే దాదాపు పదేళ్ల నుంచి పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టక పోవడంతో పార్టీ కార్యకర్తలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. నిజంగా ఒక రాజకీయ పార్టీకి కార్యకర్తలతో పాటు పార్టీ నిర్మాణం ముఖ్యం. కార్యకర్తలు నేరుగా అగ్రనేతలను కలిసే అవకాశముండదు. అందుకే గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకుంటే ఆ నేతలను సంప్రదించి తమ పనులను చక్క పెట్టుకోవడానికి ఏ పార్టీ కార్యకర్తకయినా వీలుంటుంది. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, వైసీపీ, బీజేపీలకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. బీజేపీ ఓటు బ్యాంకు తక్కువే అయినప్పటికీ ఆ పార్టీకి గ్రామ స్థాయి నుంచి నేతలున్నారు. వారికి ఒక గుర్తింపు ఉంటుంది. ఇక టీడీపీ, వైసీపీ సంగతి చెప్పాల్సిన పనిలేదు. ఎందుకంటే రెండు పార్టీలు క్షేత్రస్థాయిలో బలమైన పార్టీలు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నుంచి బలం, బలగం ఉన్న పార్టీలవి. జనసేనకు బలగం రాష్ట్రంలో ఉన్నప్పటికీ దానిని లీడ్ చేసే వారు మాత్రం లేరు. ఎందుంకటే ఒక గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్తకు కష్టం వచ్చినా, సమస్య చెప్పుకోవాలనుకున్నా ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. పవన్ కల్యాణ్ పార్టీ పెట్టి పదేళ్లవుతున్నా నిర్మాణంపై దృష్టి పెట్టలేదు పదవులను అప్పగిస్తే వాటిని దుర్వినియోగం చేస్తారన్న భయంతో నిర్మాణం చేపట్టలేదన్నవాదనలో కొంత నిజమున్నా పార్టీ మరింత బలోపేతం కావాలంటే ఖచ్చితంగా నిర్మాణం అవసరం. ఒక మాజీ ఎమ్మెల్యే జనసేన పార్టీలో చేరాలనుకున్నా ఎవరిని సంప్రదించాలన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది. పవన్ కల్యాణ్ అందరికీ అందుబాటులో ఉండరు. అదే సమయంలో తర్వాత స్థానంలో ఉన్న నేతలతో సంప్రదించాలన్నా అది సాధ్యపడటం లేదు. ఎవరి పనుల్లో వారు బిజీగా ఉంటున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చి తమ గోడు చెప్పుకున్నా కొందరికి మాత్రమే పవన్ తర్వాత నేతల దర్శనమవుతుంది. అందరికీ సాధ్యపడటం లేదు. దీంతో జనసైనికుల్లో నీరసం ఆవహించింది.. మరోవైపు 2024 ఎన్నికలకు ముందున్న ఉత్సాహం కూడా జనసైనికుల్లో కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ బయటకు వచ్చినప్పటికీ ఆయన సినీ అభిమానులు మినహా నిజమైన జనసైనికులు పెద్దగా రావడం లేదన్న వార్తలతోనైనా పవన్ కల్యాణ్ స్పందించాలంటున్నారు. కనీసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నప్పటికీ తమకు కావాల్సిన పనులను చేయించుకోవడానికి ఎవరిని సంప్రదించాలో తెలియని అయోమయంలో జనసైనికులు ఉన్నారంటే వారి పరిస్థితులను వేరే చేప్పాల్సిన పనిలేదు. అందుకే జనసైనికుల్లో ప్రస్తుతం అసంతృప్తి బాగా పేరుకుపోయిందని అనేక సర్వేల్లో వెల్లడవుతుంది. తాము పడిన కష్టాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదన్న నిరాశ ఎక్కువగా గ్రౌండ్ లెవెల్ లో కనిపిస్తుంది. పవన్ ఇప్పటికైనా మేలుకోకపోతే.. తర్వాత రాజకీయంగా ఇబ్బందులు తప్పవంటున్నారు

# ఏపీఈఆర్సీ సభ్యుల నియామకానికి నోటిఫికేషన్

**అమరావతి - సూర్యవాస్తవం, జూన్ 18 :** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి)లో ఖాళీగా ఉన్న సభ్యుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం సెలక్షన్ కమిటీని నియమించింది. ఇందుకు సంబంధించిన జిఓ 47ను ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ బుధవారం విడుదల చేశారు. అదే విధంగా ఎపిఇఆర్‌సి కూడా తన వెబ్‌సైట్‌లో నోటిఫికేషన్ పొందుపరిచింది. సెలక్షన్ కమిటీకి ఛైర్మన్‌గా రిటైర్డు జడ్జి జస్టిస్ ఎం సత్యనారాయణ మూర్తిని నియమించింది. సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఛైర్‌పర్సన్ ఉంటారు. అర్హులైన అభ్యర్థులు వారి నామినేషన్లను జులై 9వ తేదీలోపు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిరునామాకు పంపాలి. అయితే




ఎపిఇఆర్‌సి ఛైర్మన్ పదవిని రాష్ట్ర ప్రభుత్వం ఇంకా భర్తీ చేయలేదు. కమిషన్‌లో ఛైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులుగా ఉంటారు. అయితే ప్రస్తుతం వెంకటరామిరెడ్డి ఒక్కరే సభ్యులుగా ఉన్నారు. ఆయనే సభ్యులుగా ఉంటూ ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా ఉన్నారు. ఎపిఇఆర్‌సి ఛైర్మన్‌గా 2019లో నియమితులైన జస్టిస్ నాగార్జున రెడ్డి పదవీకాలం ఫిబ్రవరిలో పూర్తయింది. ఆ తరువాత సభ్యులుగా ఉన్న ఠాకూర్ రామ్‌సింగ్ ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన పదవీ కాలం కూడా ఇటీవల పూర్తయింది. ప్రస్తుతం వెంకటరామిరెడ్డి ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా ఉన్నారు. సుమారు నాలుగు నెలల నుంచి ఈ పదవిని భర్తీ చేయకుండా కేవలం సభ్యుల నియామకం కోసమే ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం వెనుక ఉన్న ఉద్దేశం తెలియడం లేదు.

## 29వ వార్డు టిడిపి సభ్యుల నూతన కమిటీ



**కదిరి- సూర్య వాస్తవం, జూన్ 18:** పట్టణంలోని 29వ వార్డు తెలుగుదేశం పార్టీ వార్డు సభ్యుల నూతన కమిటీని ఎంపిక చేస్తూ కదిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రానున్న సంస్థాగత ఎన్నికలలో భాగంగా తెలుగుదేశం పార్టీ సభ్యుల, మరియు నాయకులకు సమావేశం ఏర్పాటు చేసి రానున్న ఎన్నికలలో తేదేపా విజయ పరంపరను కొనసాగించే విధంగా చర్యలు తీసుకుంటూ నూతన కార్యాచరణ చేపట్టుతూ నూతన కమిటీని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సంస్థగత మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 29వ వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఉన్నామని తెలిపారు అందులో భాగంగా నూతన కమిటీని ఏర్పాటు చేశామంటూ పేర్కొన్నారు ఈ కమిటీల్లో భాగంగా వార్డు అధ్యక్షులు బిల్లూరు దాదా పీర్, గూని వాండ్ల చైతన్య ఉపాధ్యక్షులు రవీంద్ర,, మహబూబ్ పీరా, కార్యదర్శులుగా అత్తార్, వేణు, మహబూబ్ బాషా ఎంపిక చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాయకులు సిరాజ్, ఖతీప్ సలీం, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌బిఐ వారి మెగా రక్తదానం



**కదిరి- సూర్య వాస్తవం, జూన్ 18:** భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించి 70 వసంతాల పూర్తయిన సందర్భంగా సంబరాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమం లో భాగంగా చీఫ్ మేనేజరు శ్రీహరి ప్రసాద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు తొలుత శ్రీహరి ప్రసాద్ రక్తదాన కార్యక్రమాన్ని స్వీయంగా ప్రారంభించగా అనంతరం స్టేట్ బ్యాంకు సిబ్బంది, మరియు ఖాతాదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు సాంఘిక సేవా కార్యక్రమాల సారథిగా పేరున్న కొమ్ము విజయభాస్కర్ అధ్యక్షతన కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించారు అనంతరం ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ సరైన సమయంలో ఆసుపత్రు లలోను మరియు దుస్ సంఘటన లల లోను ఎందరో వ్యక్తులు రక్తహీనత తో ఇబ్బంది పడుతున్న సమయాల్లో నా నా ఇబ్బందులు పడుతున్నారని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో మా సంస్థ ద్వారా కొనసాగిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు స్టేట్ బ్యాంకు ఖాతాదారులు కు ప్రజలకు ఎస్బిఐ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో భాగంగా కదిరి సీనియర్ డాక్టర్ శంకరయ్య పాల్గొని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ వెంకట్ కుమార్, సుజిత, రీజనల్ మేనేజర్ శశిధర్ కుమార్, సిబ్బంది ఇస్సాక్ నాయక్, సుధీర్ కుమార్, ఆర్ ఎ సి సి చీఫ్ మేనేజర్ శ్రీ వాణి కుమార్, మరియు కదిరి లోకల్ మేనేజర్ పార్థసారథి, విశ్వేశ్వర గౌడ్, బ్యాంకు సిబ్బంది మరియు ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా రమేష్ నాయక్

**- తెదేపా అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రమేష్ నాయక్**



పామిడి సూర్యవాస్తవం జూన్ 18: టీడీపీ పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో పుట్టపర్తి నియోజకవర్గానికి పరిశీలకునిగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ ఆర్.రమేష్ నాయక్ ని నియమించిన తెలుగుదేశం పార్టీ నా పై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతలు అప్పజెప్పిన తెలుగు దేశం పార్టీకి, గుంతకల్లు శాసన సభ్యు లు గుమ్మనూరు జయరాం నాకు ఇంతటి పదవి బాధ్యతను అప్పాజెప్పిన తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి మరియు యువనేత నారా లోకేష్ బాబు కి తెదేపా అధిష్టానానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ నాకీ ఈ అవకాశాన్ని కల్పించిన అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు.

## అడవి జంతువుల మాంసం పట్టివేత

**-సానిపై రేంజి అధికారి వైసీ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం జూన్ 18:** అడవి జంతువుల మాంసం పట్టుకున్నట్లు సానిపాయ రేంజి అధికారి వై. సి. రెడ్డి కి అందిన రహస్య సమాచారము మేరకు సానిపాయ బీట్ లోని యర్రచెను ప్రదేశం నుంచి రెండు అడవి పందులను చంపి రాయచోటి వైపు తీసుకువస్తున్నారని తెలిసి సానిపాయ చెక్ పోస్టు దగ్గర తనిఖీ చేపట్టగా ఒక ద్విచక్ర వాహనం %ూ్రా 40 జు% 9554 లో ఇద్దరు నక్క నాగరాజు మరియు జగన్నాథం బాలు రెండు అడవి పందులను చంపి తెస్తుండగా పట్టి రిమాండు కు పంపడమైనది. అని ఎర్ర చందనం అక్రమ రవాణా మరియు అడవి జంతువుల పరిరక్షణ కోసం గట్టి నిఘా ఉంచాము మరియు అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సానిపాయ రేంజ్ ఆఫీసర్ వై సి రెడ్డి తెలియజేశారు. ఈ కేసులో సానిపాయ, జాంద్రపెంట మరియు బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో విద్యా మిత్ర కిట్లు పంపిణీ






**రాప్తాడు- సూర్య వాస్తవం, జూన్ 18:** విద్యార్థులు ఏకాగ్రతతో, పట్టుదలతో,శ్రద్ధగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే సునీత పేర్కొన్నారు.చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పాఠశాల కిట్లు పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరయ్యారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు.తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత విద్యార్థులకు సర్వేపల్లి రాధకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు అందజేశారు. అనంతరం పాఠశాల మొత్తం పరిశీలించి కొన్ని చోట్ల లోపాలను సరిదిద్దుకోవాలని సూచించారు.భోజనం నాణ్యత కూడా పరిశీలించారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ చదువుకు పెద్దపీట వేస్తున్నారన్నారు. పాఠశాలలంటే దేవాలయాలతో సమానం అన్నారు.ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పాఠశాలల్లో ఏ సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు మేము ముందుంటామని చెప్పారు.సూపర్ సిక్స్ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలియజేశారు.తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నగదు జమకావటంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న అందరికీ రూ.15,000 సహాయం అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు, కుటుంబంలో ఎంతమంది ఉన్న తల్లికి వందనం ఇస్తోందన్నారు.పిల్లల స్కూలు ఫీజు కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా నారా లోకేష్ తల్లికి వందనం కార్యక్రమాన్ని తల్లులకు అందిస్తున్నారని తెలిపారు.

### కష్టపడ్డ వారికే పదవులు

# సంస్థాగత ఎన్నికలపై ఎమ్మెల్యే దగ్గుపాటి

**-నాకోసం పని చేసినా.. చేయకపోయినా.. పదవులు ఉంటాయి**

**-పార్టీ సంస్థ గత ఎన్నికల నిర్వహణపై సమావేశం**

**-తన అస్తిత్వం కోసమే జగన్ రెడ్డి పల్నాడు పర్యటన.. ఎమ్మెల్యే దగ్గుపాటి**




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 18:** అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకుడికి పదవులు ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత ఎన్నికలపై రాయల్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. కర్నూలు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, అనంతపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ, టిడిపి కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర కన్వీనర్ కుమ్మర పోతులయ్య హాజరయ్యారు. అలాగే అర్బన్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు అంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా రికార్డు స్థాయి మెజారిటీతో నన్ను గెలిపించారన్నారు. ప్రతి బూత్ లో మెజారిటీ వచ్చే విధంగా కార్యకర్తలు, నాయకులు పని చేశారన్నారు. ఇది మీరు ఇచ్చిన విజయమని మిమ్మల్ని ఎప్పటికీ మరువలేనన్నారు. ప్రతి డివిజన్ లోనూ పదవులపై పోటీ ఉంటుందని పోటీ లేని చోట ఏకగ్రీవంగా ఎన్నిక ఉంటుందన్నారు. పోటీ ఉంటే పార్టీ అధిష్టానానికి పేర్లు పంపుతామన్నారు. ఎన్నికల్లో నాకోసం పనిచేసిన చేయకపోయినా అవన్నీ పరిగణలోకి తీసుకోనని వారు తెలుగుదేశం పార్టీ నాయకుడు అయితే చాలని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ రెడ్డి సర్వనాశనం చేశాడని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషిచేసి రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలో పెట్టారన్నారు. ఓవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. జగన్ పల్నాడు పర్యటన కేవలం తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకేనన్నారు. ఎవరైనా పరామర్శకు వెళితే ఇలా మంది మార్బలంతో వెళ్తారా అని ప్రశ్నించారు. జగన్ కి 11 సీట్లు మాత్రమే వచ్చాయని.. ఆయన కేవలం పులివెందుల ఎమ్మెల్యే మాత్రమే అన్నారు. కానీ ఆయన ప్రతిపక్ష నేతగా చెప్పుకుంటూ తాను కూడా ఉన్నానని నిరూపించుకునేందుకు ఇలాంటి బాల ప్రదర్శనలు చేస్తున్నారని విమర్శలు చేశారు. మరోవైపు అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ఏ నాయకుడికి అన్యాయం జరగదన్నారు. పార్టీలో చిన్న తప్పు చేసినా సరే క్రమశిక్షణ చర్యలు కూడా ఉంటాయన్నారు. ప్రస్తుతం సంస్థాగత ఎన్నికల్లో కష్టపడ్డ వారికి మాత్రమే పదవులు ఉంటాయని స్పష్టం చేశారు. మరోవైపు జగన్ అసమర్ధ పాలన వల్లే రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఏరోజైతే చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేశారో ఆరోజే జగన్ పతనం ప్రారంభమైందని త్వరలోనే పార్టీ భూస్థాపితమవుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో పార్టీ మరింత బలంగా మారిందని సంస్థాగత ఎన్నికల పరిశీలకులు లక్ష్మీనారాయణ, రామ్మోహన్ చౌదరి, కుమ్మరి పోతులయ్య లు అన్నారు. అందరికీ సమన్యాయం ఉంటుందన్నారు.

# రైతులు సకాలంలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

**- బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ**




**సిద్దవటం - సూర్యవాస్తవం, జూన్ 18:** వరి పంట సాగు చేసే రైతులు సకాలంలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ సూచించారు. సిద్ధవటం మండలం జ్యోతి గొల్లపల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ముఖాముఖి నిర్వహించి పలు సందేహాలను నివృత్తి చేశారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు విధి విధానాలను వివరించారు. పీఎం కిసాన్ పథకం గురించి వివరించారు. జ్యోతి గొల్లపల్లి గ్రామంలో వరి పంట ప్రధానమైనదని ఇంకో 15 రోజుల్లో వరినాట్లు ప్రారంభమవుతాయన్నారు. జీవన ఎరువుల ప్రాధాన్యత, వాడకం, భాస్వరం కరిగించే బ్యాక్టీరియా, సూడో మోనాస్ ఫ్లోరిసెన్స్ అనే తెగుళ్ల నియంత్రణ మందు వాడే విధానం గురించి వివరించారు. డ్రోన్ టెక్నాలజీ వినియోగం, సబ్సిడీ పై పంపిణీ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరిలో గట్లు వెడల్పుగా ఉంచుకోవడం, కొనలు తుంచి నాటడం, కాలి బాటలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. వరి నారు తీసే వారం ముందు కార్బోఫురాన్ 3జి గుళికలు ఎకరాకు సరిపడా నారు మడిలో 480 గ్రాములు వేసుకోవాలన్నారు. నారు మడిలో కేలీలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు, దోమ పోటు, అగ్గి తెగులు వంటి చీడ పీడల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వంతాటిపల్లి, పెద్దపల్లి, మాధవరం- 2 రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రకాల రిజిస్టరులను పరిశీలించారు. అన్నదాత సుఖీభవ పథకం పై సమీక్ష నిర్వహించి సిబ్బందికి తగు సలహాలు , సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హత కుటుంబానికి అందేలా చూడాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఉంటా : ఏవో కృష్ణ చైతన్య



**రాప్తాడు- సూర్యవాస్తవం, జూన్ 18:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ చైతన్య పేర్కొన్నారు. రాప్తాడు మండల పరిధిలోని మారూరు రైతు సేవ కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విత్తన వేరుశనగ కాయలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవ సంబంధించి ఈ కేవైసీ పెండింగ్ ఉన్నవాళ్ళు వెంటనే చేయించుకోవాలని తెలియజేశారు.రైతులకు ఏ విధమైన సాంకేతిక సలహాలు అవసరమైనా వ్యవసాయ అధికారులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల పట్టు పరిశ్రమ సాంకేతిక అధికారి డాక్టర్ భీమిరెడ్డి అంజన్ రెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటల వైపు కూడా రైతులు దృష్టి సారించాలని అప్పుడే రైతు కుటుంబాలు ఆర్థికంగా పరిపుష్టి సాధించగలవని అన్నారు. పట్టుపురుగుల పెంపకం చేపట్టడానికి ఆసక్తి ఉన్న రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రాయితీలను అందిస్తున్నాయి. మల్బరీ మొక్క నాటడానికి ఎకరానికి 22,500 అందిస్తున్నాము. అదేవిధంగా పట్టుపురుగుల పెంపకం గదిని నిర్మించుకోవడానికి రూ.3 లక్షల 37 అందిస్తున్నాము.ఇవేకాక అన్ని దశలలో అనేక రాయితీలు రైతులు పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర అధికారి ఎన్ హర్షవర్ధన్ ఎంపీ ఈవో నరేష్ రైతులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in


## బాధితురాలు శిరీషకు రూ.5 లక్షల చెక్కు అందజేత



**కుప్పం – సూర్య వాస్తవం, జూన్ 18 :** కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకున్న ఘటనలో గాయపడ్డ శిరీషను పరామ ర్శించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రూ. 5 లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించిన విషయం విధితమే. ముఖ్యమంత్రి శిరీషకు నష్ట పరిహారం ప్రకటించి 24 గంటలు గడవకముందే కడా పీడి వికాస్ మరమ్మత్ కడా కమిటీ సభ్యులు పిఎస్ మునిరత్నం, తెలుగుదేశం పార్టీ కార్యని ర్వాహక కార్యదర్శి డాక్టర్ బి ఆర్ సురేష్ బాబు, ముఖ్యమంత్రి ప్రకటించిన సొమ్మును చెక్కు రూపంలో బుధవారం బాధితురాలికి అందించారు. అంతేకాకుండా త్వరలో బాధితురాలికి కుప్పం పురపాలక సంఘం పరిధిలో 50 సెంట్ల స్థలాన్ని మంజూరు చేయడంతో పాటు తన జీవనోపాధికి ఉద్యోగాన్ని కల్పిస్తామని, అలాగే ఆమె కుమార్తెను నిజలాపురంలోని సాంఘిక గురుకుల పాఠశాలలో చేర్పించి తన విద్యాభ్యాసానికి సహకరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, బెండనకుప్పం బాబు, రాజారామ్, డాక్టర్ వెంకటేష్, రాజ్ కుమార్, సత్యేంద్ర శేఖర్, పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు, వేణు, ప్రేమ్ కుమార్, ఆర్ముగం, సామగుట్టపల్లి, శీగలపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.హెచ్.ఎస్.ఆర్.సీ శిక్షణకు సిద్దవటం వైద్యాధికారి ఎంపిక



**సిద్దవటం – సూర్య వాస్తవం, జూన్ 18:** ఢిల్లీలోని జాతీయ ఆరోగ్య వ్యవస్థల వనరుల కేంద్రం (ఎన్.హెచ్.ఎస్.ఆర్.సీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కడప జిల్లా సిద్దవటం సీహెచ్సీ కి చెందిన వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 28వ తేది వరకు ఐదు రోజుల పాటు ఢిల్లీ లో శిక్షణ ఉంటుందన్నారు. ఇది భారతదేశంలో గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను మెరుగుపరచడానికి ప్రభుత్వం చేపట్టిన ఒక కార్యక్రమమన్నారు. శిక్షణ పొందడం ద్వారా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడానికి సాంకేతిక సహాయాన్ని అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## వాతావరణంలోని మార్పుల వల్లే వైరల్ జ్వరాలు

**- జ్వరాలు సోకితే నిర్లక్ష్యం చేయకండి - రోగులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి**

**- సిద్దవటం సీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్**



**సిద్దవటం–సూర్య వాస్తవం, జూన్ 18:** వాతావరణంలోని మార్పుల వల్లే వైరల్ జ్వరాలు సోకుతున్నాయని రోజుకు 30 నుంచి 40 మంది వరకు రోగులు సిద్దవటం సీహెచ్సీ లో జ్వరపీడితులు చికిత్సలు పొందుతున్నట్లు సిద్దవటం సీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ తెలిపారు. సిద్దవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో బుధవారం ఆయన జ్వరాలు సోకిన రోగులను పరీక్షించి చికిత్స అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని సిద్దవటం, జంగాలపల్లి, ఎస్. రాజంపేట, వంతాటిపల్లి, జ్యోతి, పొన్నవోలు, వెంకటాయపల్లి, పెద్దపల్లి, మాధవరం–1 తదితర గ్రామాలకు చెందిన వారు జ్వరాలతో ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారన్నారు. రోజుకు 160 నుంచి 170 ఓపి ఉంటుండగా అందులో దాదాపు 40 మందికి వాంతులు, వీరేచనాలు, జ్వరాలు సోకి ఆసుపత్రికి వస్తున్నారన్నారు. ముఖ్యంగా రోగులకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించామన్నారు. సిద్దవటం ఎగువపేట కు చెందిన మధుకేశవ రెడ్డి, ఆయన ఇద్దరు కుమారులకు వైరల్ జ్వరాలు సోకడం వల్ల ప్లేట్ లెట్స్ 10 వేలకు పడిపోయాయన్నారు. వారిని ఆసుపత్రిలో ఐదు రోజుల పాటు ఉంచి చికిత్స అందించడంతో ప్రస్తుతం ప్లేట్ లెట్స్ సాధారణ పరిస్థితిలోకి వచ్చాయన్నారు. జ్వరాలు సోకిన వెంటనే రోగులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలో ఉన్న వైద్యశాలలో వైద్యసేవలు పొందాలని ఆయన సూచించారు.

## పామిడి తహశీల్దార్‌గా షర్మిల



**పామిడి–సూర్య వాస్తవం, జూన్ 18:** పామిడి మండల తహశీల్దార్గా బుధవారం రోజున షర్మిలా బాధ్యతలు స్వీకరించారు. ఆమె కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా పనిచేస్తూ సాధారణ బదిలీపై ఇక్కడకు వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

## బాధితురాలు శిరీషను
# పరామర్శించిన ఎన్డీయే కూటమి నేతలు

**- తనకు న్యాయం చేయాలంటూ కన్నీటి పర్యంతమైన శిరీష**

**- అండగా ఉంటామంటూ మనో ధైర్యాన్ని అందించిన కూటమి నేతలు**



**కుప్పం–సూర్య వాస్తవం, జూన్ 18 :** సభ్య సమాజం తలదించుకునేలా కుప్పం మండలం మున్సిపాలిటీ పరిధిలోని నారాయణపురం గ్రామంలో తన భర్త తీసుకున్న అప్పు తీర్చలేదని అమానుషంగా తన బిడ్డ ఎదుటే చిత్రహింసలు పెట్టి, శిరీష అనే మహిళను చెట్టుకు కట్టేసి కొట్టిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ దాడి విషయం రాష్ట్ర వ్యాప్తంగా పత్రికలలో సామాజిక మాధ్యమాలలో రావడంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం నియోజకవర్గ శాసన సభ్యులు నారా చంద్రబాబు నాయుడు బాధిత మహిళను ఫోన్ ద్వారా పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత మహిళను చిత్రహింసలకు గురి చేసిన వారిని అరెస్టు చేయిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ఆమెకు ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల ఆర్థిక సాయం అందజేశారు. కాగా ఈ సంఘటనపై కుప్పం నియోజకవర్గ కూటమి పార్టీ నేతలు జనసేన పార్టీ కుప్పం ఇంచార్జ్ నరేష్,భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి నాథ్, దళిత ఉద్యమ నేత దేవరాజ్ మాదిగతదితరులు కుప్పం 100 పడగల ఆసుపత్రిలోని బాధిత మహిళ శిరీషను పరామర్శించారు. ఆమెపై అమానుషంగా దాడి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఫోన్ ద్వారా కూటమినేతలతో పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితురాలు శిరీషపై జరిగిన దాడి విషయాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి మండపల్లి రాంప్రసాద్ కు జనసేన పార్టీ కుప్పం ఇంచార్జ్ నరేష్ తెలియజేశారు. దీంతో మంత్రి రాంప్రసాద్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే స్వయంగా వచ్చి కలిసి తగిన న్యాయం చేస్తానని శిరీష కు భరోసా కల్పించారు. హోం మంత్రి అనిత ఆమెను పరామర్శిస్తూ శిరీష పై దాడి చేసిన వారిని కఠినంగా షిక్ష్ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కూటమి నేతలతో బాధిత మహిళా శిరీష మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో తన మీద దాడి చేశారని, తనకు ఆ గ్రామంలో ప్రాణహాని ఉందని వాపోయారు. అలాగే 10 రూపాయలు వడ్డీ తీసుకుని మా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేశారని తన బిడ్డను తన ముందే అవతలికి విసిరి రోడ్డు పక్కన పారేశారని తనను తాళ్లతో కట్టేసి తీవ్రంగా కొట్టారని ఆమె కన్నీళ్ళతో తన గోడును వెళ్లబోసుకున్నారు.మొత్తం మీద ఈ ఘటన జరగడం చాలా విచారకరమని ఎన్డీయే కూటమి నేతలు తీవ్రంగా ఖండిస్తూ బాధిత శిరీష కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిల సహకారంతో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా కుప్పం నియోజకవర్గంలో వడ్డీ వ్యాపారుల జోరు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెలుఎత్తుతున్నాయి. తమిళనాడు ప్రభుత్వం ఇటీవల ప్రజలను వడ్డీ వ్యాపారంతో హింసిస్తే జైలు శిక్ష, జరిమానా విధిస్తామని ప్రకటించడం హర్షదాయకమని స్థానికులు అంటున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి చట్టాన్ని ఆంధ్రప్రదేశ్లో కూడా తీసుకురావాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన భారతీయ జనతా పార్టీ వీరవనితలు, దళిత నేతలు బాల చంద్రబాబు, కోదండ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగాను
# క్రమం తప్పకుండా కొనసాగించాలి

**- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**- యోగాతో మానసిక ఒత్తిడి దూరం**

**- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**





**శ్రీకాళహస్తి–సూర్య వాస్తవం, జూన్ 18 :** యోగా మన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చునని ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ను క్రమం తప్పకుండా కొనసాగించాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని శ్రీకాళహస్తి ఆలయం, గాలిగోపురం దగ్గర ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం కార్యక్రమంలో భాగంగా యోగాంధ్ర 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ , శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యోగా వలన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని అప్పుడే ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు రాష్ట్ర వ్యర్థంగా, జిల్లా వ్యాప్తంగా చేసుకుంటున్నాము అని యోగాంధ్రలో భాగంగా యోగా ను ప్రతి ఒక్క ఇంటికి ప్రతి ఒక్క మనిషికి చేరవేసేలాగా గౌరవ ముఖ్యమంత్రి గారు జిల్లా అధికారులకు ప్రజా ప్రతినిధులకు అందరికీ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మన జిల్లాలో సుమారుగా తొమ్మిది లక్షల మంది పైగా యోగా లో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి ఒక్కరికి యోగా మీద శిక్షణ ఇవ్వడం జరిగింది అని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున కూడా ప్రతి ఒక్క చోట ప్రతి ఒక్క ఇంట్లో, ప్రతి ఒక్క గ్రామం, సచివాలయం పరిధిలో మండల పరిధిలో నియోజకవర్గ పరిధిలో జిల్లా స్థాయి పరిధిలో అన్ని చోట్ల కూడా 21వ తారీఖున చాలా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం చేయబోతున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల నుంచి పెద్దవాళ్ళ వరకు ప్రతి ఒక్కరు కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు. యోగా మన జీవితంలో ఒక దినచర్యలో భాగంగా అవ్వాలనీ, 21 తారీకు తర్వాత కూడా ప్రతి ఒక్క యోగాను కొనసాగించాలని అన్నారు. యోగా మన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరుగడం, మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత, దీర్ఘకాలిక జబ్బులను కూడా నయం చేస్తుందని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు కూడా యోగా ను మీ జీవితంలో ఒక భాగం చేసుకోవాలి యోగాంధ్రాలో భాగంగా మనం జిల్లాలో చాలా క్యాంపెయిన్స్ చేసాం అదేవిధంగా అత్యంత ప్రాముఖ్యమైనటువంటి మన జిల్లాలో రెండు ప్రదేశాలలో కూడా యోగా చేసాం అని తెలిపారు. శ్రీకాళహస్తీస్వర స్వామి చెంతన మనం ఈరోజు శ్రీకాళహస్తి పట్నంలో యోగా చేసుకుంటున్నాం ఇక్కడ చాలా ఆహ్లాదకరంగా ఉంది అన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విన్నూత ఆలోచన దిశలో ఈరోజు ఇక్కడ యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నటువంటి యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు గిన్నిస్ బుక్ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. జిల్లాలో 9 లక్షల పైగా యువత, యువకులు వృద్ధులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఈనెల 21వ తేదీ జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావచ్చు అని తెలిపారు. ఉరుకుల పరుగులు జీవితంలో మార్పు రావాలన్న ఆరోగ్యం బాగుండాలి అన్న యోగ అనేది తప్పనిసరి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక అరగంటసేపు తమ కోసం సమయం కేటాయించి మెదడు, ఆత్మ ప్రశాంతంగా ఉండేలా ఆనందకర జీవితం గడపాలని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ లో ప్రధానమంత్రిని కూడా యోగాంధ్రలో భాగస్వామి అయ్యేలా యోగ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడినుంచి దూరమయ్యేలా యోగా ను వారి జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ బాపిరెడి, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు మహిళలు, విద్యార్థులు, యోగ అభ్యాసకులు పాల్గొన్నారు.

## సీఎం నియోజకవర్గంలో
# వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

**- కుప్పం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల గోపి**

**- వడ్డీ బాధితురాలు శిరీష కు కాంగ్రెస్ పార్టీ నేతల పరామర్శ**



**కుప్పం – సూర్యవాస్తవం, జూన్ 18 :** సోమవారం కుప్పం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన శిరీష అనే మహిళపై అదే గ్రామానికి చెందిన ముని కన్నప్ప కుటుంబ సభ్యులు నలుగురు దాడి చేసిన ఘటనలో గాయపడ్డ బాధితురాలు శిరీషను కాంగ్రెస్ పార్టీ నేతలు బుధవారం పరామర్శించారు. సభ్య సమాజం తలదించుకునేలా ఆమెను రోడ్డుపై చెట్టుకు తాళ్లతో కట్టేసి విచక్షణ రహితంగా కొట్టడం అమానుషమైన చర్య అంటూ వారు ఈ సంఘటనను ఖండించారు. కుప్పం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను కుప్పం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల గోపి, కుప్పం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునస్వామి, కుప్పం మున్సిపల్ పార్టీ అధ్యక్షులు నిజాముద్దీన్ నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఇర్ఫాన్ గుడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణప్ప తదితరులు బాధిత మహిళ ను పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ వ్యాపారుల ఆగడాలు ఎక్కువైపోతున్నాయని ప్రభుత్వం వీరిపై కఠినమైన చర్యలు తీసుకుని,అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులను తమిళనాడు ప్రభుత్వం అమలు చేస్తున్న శిక్షలాగా ఆంధ్రప్రదేశ్లో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## వైసీపీ అరాచకాలను కొనసాగనివ్వం

### - ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం-సూర్య వాస్తవం, జూన్ 18:** ప్రశాంతతకు మారుపేరైన కుప్పం నియోజకవర్గంలో అలజడిని సృష్టించి అరాచకాలకు పాల్పడే వైసిపి ఆగడాలను కొనసాగనివ్వబోమని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.కుప్పం మండలం రాగిమానుమిట్ట గ్రామానికి చెందిన అంగన్వాడీ కార్యకర్త నజ్మా పై కో ఆప్షన్ సభ్యుడు అఫ్తర్ ఆమెపై కత్తితోదాడి చేసిన ఘటనపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక రౌడీషీటర్ను కోఆప్షన్ సభ్యుడిగా చేశారని విమర్శించారు.ఆ పార్టీ నేతలు ఇంత అఘాయిత్యానికి పాల్పడిన ఆ కోఆప్షన్ సభ్యుడు అఫ్తర్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోగలరా అని ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ ను ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి నేటి పర్యటనలో కాన్వాయ్ ఢీకొని గాయపడిన వ్యక్తిని పరామర్శించని వ్యక్తిత్వం జగన్మోహన్ రెడ్డిదని ఎద్దేవా చేశారు.కాగా ఆ కోఆప్షన్ సభ్యుడి చేతిలో గాయాలపాలైన మహిళ నజ్మాను కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమాచారం అందుకున్న ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు, కడా కమిటీ సభ్యులు పి ఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు, లతో కలిసి కుప్పం పట్టణ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మండల మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, వాన గుట్టపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శివకుమార్, విస్తరణ విభాగ కమిటీ సభ్యులు బెందనకుప్పం బాబు, రాజారాం, కన్నన్ తదితరులు బాధితురాలిని పరామర్శించారు.

## ప్రభుత్వ సహకారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

### - టిడిపి కౌన్సిలర్ జాకీర్ అహ్మద్



**కుప్పం-సూర్య వాస్తవం, జూన్ 18:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న తల్లికి వందనం పథకాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ నాయకుడు కుప్పం 19 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ జాకీర్ అహ్మద్ అన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి సమున్నత స్థాయికి చేరుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ "విద్యార్థి మిత్ర" కిట్ల పంపిణీలో భాగంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్ఎస్ పేట జడ్పీ ఉన్నత ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్య ఎదురైనా తనకు తెలియజేయాలని ఆ సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన విద్యార్థులకు నోటు పుస్తకాలు, టెక్స్ట్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల చైర్మెన్ అల్లాబకష్, వైస్ చైర్మన్ అజ్మత్, కో ఆప్షన్ మెంబర్లు ఖాసీం, జాలు, షామీర్, ప్రధానోపాధ్యాయులు మోహన్ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 18:** ఐసీడీఎస్ అనంతపురం రూరల్ ప్రాజెక్ట్ పరిధిలోని ఎ.నారాయణపురం అంగన్వాడీ కేంద్రం-2లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం బుధవారం విజయవంతంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ వి.లావణ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సూపర్ వైజర్ పి.జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ.. మూడేళ్ల వయస్సు నిండిన పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం వారిని అంగన్వాడీల్లో చేర్పించాలని కోరారు. ఆరేళ్లు నిండిన పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. అనంతరం చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అప్పుల బాధలు తాళలేక భార్యా, భర్తలు ఆత్మహత్యాయత్నం

### -భర్త మృతి, వెంటిలేటర్ పై భార్యకు వైద్యం



**సిద్దవటం - సూర్యవాస్తవం, జూన్ 18:** అప్పుల బాధలు తాళలేక సిద్ధవటం మండలంలోని దేగనవాండ్ల పల్లికి చెందిన భార్యా, భర్తలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ మేరకు నిమ్మకాయల నాగేంద్ర రెడ్డి (35) మృతి చెందగా, భార్య పుష్పవేణి వెంటిలేటర్ పై చికిత్స పొందుతోంది. ఈ నెల 10 వ తేదిన తిరుమల దర్శనానికి వెళుతున్నామని కుమారుడు అమర్నాథ్ రెడ్డి, కుమార్తె లావణ్య లను తల్లిదండ్రులు మునిరెడ్డి, పార్వతమ్మ ల వద్ద వదిలి వెళ్లారు. ఈ నేపథ్యంలో తిరుపతిలోని ఓ లాడ్జిలో రూమ్ తీసుకుని విషం సేవించి ఫోన్లో తల్లిదండ్రులకు విషయాన్ని తెలిపి ఆసుపత్రిలో చేరారు. విషయాన్ని తెలుసుకున్న తండ్రి ముని రెడ్డి బంధువులతో కలిసి ఆసుపత్రికి వెళ్లారు. నాగేంద్ర రెడ్డి చికిత్స పొందుతూ తెల్లవారుఝామున మృతిచెందగా కోడలు అపస్మారక స్థితిలో ఉంది. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుపతి ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## వ్యవసాయ యాంత్రీకరణను డ్రోన్లను రైతులందరూ వినియోగించుకోవాలి

**-జిల్లాలో 979 రైతులకు 1,44,59,82 రూపాయల సబ్సిడీ మెగా చెక్కును అందించిన జిల్లా కలెక్టర్**
**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి-సూర్య వాస్తవం, జూన్ 18:** వ్యవసాయ శాఖ అందిస్తున్న యాంత్రీకరణ పథకం మరియు కిసాన్ డ్రోన్ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యములో వ్యవసాయ యాంత్రీకరణ పథకం నిధుల విడుదల కార్యక్రమము నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సన్న, చిన్న కారు రైతులకి వ్యక్తిగతంగా 50% రాయితీ పై వివిధ వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు .రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 కు గాను 25,192 మంది రైతులకు 50% రాయితితో 60.53 కోట్ల రూపాయలు రాయితీ నిధులు విడుదల చేయడము జరిగిందని కలెక్టర్ తెలిపారు. అన్నమయ్య జిల్లాలో 979 మంది చిన్న, సన్న కారు రైతులకి 1,44,59,82/- (కోటి నలబై నాలుగు లక్షల రూపాయలు) రాయితీ మంజూరు చేయడము జరిగిందని అన్నారు. దీనికి సంబందించిన మెగా చెక్ ను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల చేతుల మీదుగా లబ్ధి దారులకు అందజేశారు. 2025-26 గాను యాంత్రీకరణ పథకం త్వరలోనే మొదలు అవుతుంది, అన్నీ రకాల యంత్ర పరికరాలను 50% రాయితితో అందజేస్తారని, రైతులు వారి రైతు సేవ కేంద్రం ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే, 80% రాయితీ పై కిసాన్ డ్రోన్ ను అందిస్తున్నారు, 5 మంది రైతులు గ్రూప్ గా ఏర్పడి ఈ కిసాన్ డ్రోన్ తీసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి జిల్లా వ్యవసాయఅధికారి మజీద్అహ్మద్, రాయచోటి, లక్కిరెడ్డి పల్లి, పీలేరుసహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## చెక్కభజన కళాకారులను ప్రభుత్వం గుర్తించాలి

### - చంద్రచెర్ల హరి డిమాండ్



**తాడిపత్రి-సూర్య వాస్తవం, జూన్ 18:** కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం ఆరో వార్షికోత్సవం సందర్భంగా జులై 22వ తేది న నార్పల మండల కేంద్రంలో జరగనున్నాయని ఆ సంఘానికి సంబంధించిన బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశర్ల హరి కరపత్రంలో విడుదల చేయడమైనది ఆవిర్భావ వార్షిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రచర్ల హరి ని ఆహ్వానించడం జరిగిందని సందర్భంగా చంద్రాచెర్ల హరి మాట్లాడుతూ వందల సంవత్సరాల గల ప్రాచీన కళారూపమై న ఈ చెక్కభజన రామాయణం మహాభారత ఇతిహాసాలను పురాణాలను సంవత్సరాలుగా భారతదేశంలో శ్రమ నుండి పుట్టిన ఆటపాట మాట భాష నృత్యం భజనలు నిజానికి తెలియజేయడంలో సమస్యలపై గళం విప్పుతూ పదం పాడుతూ గజ్జ కట్టి అడుగులేస్తున్న చెక్కభజన కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి. చెక్కభజన కళాకారులు దేవుడు పాటైనా దేశభక్తి పాటైనా జన చైతన్య గీతమైన ప్రజలకు మానసిక ఆనందమే గాక ఆయా సమస్యలపై పల్లెల్లో అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తూ రాయలసీమలో అనంతపురం సత్య సాయి కర్నూలు కడప చిత్తూరు జిల్లాలో ఉన్న ఎందరో చెక్కభజన గురువులు అనేకమంది కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో వివరిస్తూ ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించి సౌండ్ సిస్టం వాయిద్యాలకు రాయితీ కల్పించాలని వారికి పెన్షన్ మంజూరు చేయాలని ఇళ్ల స్థలాలు తో పాటుగా అనేక ప్రాంతాలకు వెళ్లవలసి ఉంటుంది కావున చెక్కభజన కళాకారులు బస్సు పాసులు కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. జులై 22వ తేది నా నార్పల మండల కేంద్రం నందు జరిగే శ్రీ కోదండ రామా చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం ఆరవ ఆవిర్భావ దినోత్సవానికి రాయలసీమ వ్యాప్తంగా ఉన్నటువంటి చెక్కభజన కళాకారులు గురువులు మరియు రంగస్థలం కళాకారులు హాజరు కావాలని ఈ సందర్భంగా రాష్ట్ర అవార్డు గ్రహీత ఎస్ పుల్లయ్య కు ప్రముఖ రంగస్థలం నటులు నరహరి (నరసింహ) మరియు మిగతా చెక్కభజన కళాకారులకు ప్రముఖుల చేత సన్మానం ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుంది.తద్వారా మన సమస్యల పరిష్కారానికి కృషి చేసుకుందామని జిల్లాలో ఉన్న ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చెక్కభజన కళాకారులు శ్రీ కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర నంది అవార్డు గ్రహీత అమ్మలదిన్నె కుళ్లాయప్ప కార్యదర్శి కే మల్లికార్జున డీలర్ రామకృష్ణ, డప్పు కళాకారుడు నాగేంద్ర, రమణ, బెరాకా శ్రీరాములు పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు పోక్సో చట్టంపై అవగాహన

### - సిద్దవటం ఎస్సై మహమ్మద్ రఫీ



**సిద్దవటం-సూర్య వాస్తవం, జూన్ 18:** విద్యార్థినీ, విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించినట్లు సిద్దవటం ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. మండలంలోని టక్కోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థినీ, విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పాఠశాలల్లోని విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పోక్సో చట్టం అనేది లైంగిక నేరాల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించే భారతీయ చట్టమన్నారు. బాల బాలికలపై లైంగిక వేధింపులకు సంబంధించి లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (ప్రొటెక్షన్ అఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఆఫన్సెస్ యాక్ట్, 2011) ని 2012 మే 22న భారత పార్లమెంటు ఆమోదించిందన్నారు. ఇది ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్, 2012 గా 2012 నవంబరు 14 నుండి అమలులోకి వచ్చిందన్నారు. భారతదేశం లోని మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఒక మార్గదర్శకాన్ని ఆమోదించిందన్నారు. చట్టానికి అనుగుణంగా ప్రభుత్వం రూపొందించిన నిబంధనలను కూడా నవంబరు 2012లో నోటిఫై చేయడంతో చట్టం అమలు అవుతుందని ఎస్సై తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీస్ టెక్నికల్ సిబ్బందికి ప్రోత్సాహకాలు అందజేసిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 18:** ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం జిల్లా పోలీసుశాఖ సుమారు 12 ఐ.టి అప్లికేషన్లు అమలు చేస్తోంది.వీటిలో సి.సి.టి.ఎన్.ఎస్, మీ సేవ, స్మార్ట్ పోలీస్, ఐరాడ్ , ఈ చలానా, తదితర అప్లికేషన్లు ముఖ్యమైనవి.జిల్లాలో ఈ అప్లికేషన్ల అప్డేషన్ లో జాప్యం లేకుండా రాష్ట్ర స్థాయిలో పోటీ పడే విధంగా మానిటర్ చేయడంలో పోలీస్ టెక్నికల్ టీం ప్రతిభావంతమైన విధులు నిర్వర్తిస్తోంది.అంతేకాకుండా... ఐదు నెలల కిందట స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో



కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే...ఈ ప్రక్రియలో భాగంగా ...అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన, బయోమెట్రిక్ తీసుకోవడంతో పాటు ఎత్తు, ఛాతీ, తదితర ఫిజికల్ మెజర్ మెంట్స్ మరియు ఆతర్వాత 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. ప్రతీ ఈవెంట్ వద్ద ఏమాత్రం జాప్యం జరుగకుండా టెక్నికల్ సిబ్బంది అప్ డేషన్ చేస్తూ మంచి పని తీరు కనపరిచారు.జిల్లాలో ఐ.టి.అప్లికేషన్స్ అమలు చేయడంలో ప్రతిభావంతంగా పని చేస్తుండటం. కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షల్లో మంచి విధులు నిర్వర్తించడాన్ని జిల్లా ఎస్పీ అభినందిస్తూ టెక్నికల్ సిబ్బందికి స్మార్ట్ వాచ్ లు అందజేశారు.

# 'కూలీ' ఫస్టు రికార్డు అదే అవుతుందట!

- రజనీకాంత్ తాజా చిత్రంగా 'కూలీ'
- 350 కోట్ల బడ్జెట్ తో రూపొందిన సినిమా
- విదేశీ హక్కుల కోసం గట్టి పోటీ
- ఆగస్టు 14వ తేదీన సినిమా రిలీజ్




రజనీకాంత్‌ను ఎప్పటికప్పుడు మరింత కొత్తగా చూపించడానికి కుర్ర దర్శకులంతా పోటీ పడుతున్నారు. ఆ జాబితాలో ఇప్పుడు లోకేశ్ కనగరాజ్ వంతు వచ్చేసింది. రజనీకాంత్ తో ఆయన రూపొందించిన 'కూలీ' గురించే ఇప్పుడు అంతా మాట్లాడుకుంటున్నారు. కమల్ వంటి సీనియర్ స్టార్ కి 'విక్రమ్' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన లోకేశ్, రజనీతో చేసే మేజిక్ ఎలా ఉంటుందో చూడటానికి అభిమానులంతా వేయి కళ్లతో వెయిట్ చేస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో నిర్మితమైన ఈ సినిమాకి, కళానిధి మారన్ నిర్మాతగా వ్యవహరించాడు. దాదాపు 350 కోట్ల రూపాయలతో ఈ సినిమాను నిర్మించినట్టుగా వినికిడి. దేశ విదేశాలలో రజనీకి గల క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పనిలేదు. ఆయన గత చిత్రాల కంటే ఎక్కువగా ఈ సినిమాకి బిజినెస్ జరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. విదేశీ పంపిణీ హక్కులకి సంబంధించి 70 – 80 కోట్లు చెల్లించడానికి కొన్ని బడా సంస్థలు సిద్ధంగా ఉన్నాయట. అయితే నిర్మాత కళానిధి మారన్ అంతకుమించిన రేటు చెబుతున్నారని సమాచారం. విదేశీ రైట్స్ 80 కోట్లు దాటితే, ఈ సినిమా ఫస్టు రికార్డు అదే అవుతుందని అంటున్నారు. నాగార్జున .. ఉపేంద్ర .. శృతిహాసన్ ముఖ్యమైన పాత్రలను పోషించిన ఈ సినిమా, ఆగస్టు 14న థియేటర్లకు రానుంది.

# విశ్వంభర 'స్పెషల్'కు భీమ్స్!



చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న 'విశ్వంభర' చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉండగా దానికి సంగీతం అందించేందుకు యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్‌ను మేకర్స్ రంగంలోకి దించబోతున్నారు. సినిమా మొత్తానికి కీరవాణి సంగీతం అందించినా.. ఆ ఒక్క పాట మాత్రం భీమ్స్ కంపోజ్ చేయబోతున్నారు. చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో ఈ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఫోక్, ఐటమ్స్ సాంగ్స్ చేయడంలో భీమ్స్ స్పెషలిస్ట్. చాలాకాలం విరామం తర్వాత చిరంజీవి నటిస్తున్న సోషియో ఫ్యాంటసీ అడ్వెంచరస్ యాక్షన్ మూవీ ఇది. ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్పెషల్ సాంగ్ మినహా షఉటింగ్ అంతా పూర్తయింది. అన్ని కుదిరితే ఆగస్ట్ నెలాఖరు లేదా సెప్టెంబర్ మొదటి వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది.

# 'కన్నప్ప'తో కొడుకు తెరంగేట్రం

- మంచు విష్ణు తనయుడు అవ్రామ్ సినీ రంగ ప్రవేశం
- జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా 'కన్నప్ప' సినిమా విడుదల



ప్రముఖ నటుడు మంచు విష్ణు తన కుమారుడు అవ్రామ్ సినీ రంగప్రవేశం గురించి సామాజిక మాధ్యమాల ద్వారా ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'కన్నప్ప'తో అవ్రామ్ వెండితెరకు పరిచయం కానున్నాడు. ఈ చిత్రంలో విష్ణు పోషిస్తున్న తిన్నడి పాత్ర యొక్క బాల్య సన్నివేశాలలో అవ్రామ్ కనిపించనున్నాడు. ఈ సందర్భంగా విష్ణు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన చేశారు. "కన్నప్ప' సినిమాతో నా కుమారుడు అవ్రామ్ నటుడిగా పరిచయం అవుతున్నాడు. వాడు సినిమా సెట్‌లోకి అడుగుపెట్టిన క్షణం, కెమెరా ముందు నిలబడిన తీరు, సంభాషణలు పలికిన విధానం.. ఇవన్నీ నా జీవితంలో ఎప్పటికీ మరచిపోలేని భావోద్వేగభరితమైన ఘట్టాలు. ఒక తండ్రిగా, ఒకప్పుడు నేను కలలుగన్న సినీ ప్రపంచంలోకి నా కుమారుడు అడుగుపెట్టడం చూస్తుంటే మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది. ఈ అనుభూతి దేనితోనూ పోల్చలేనిది. ఇది కేవలం ఒక సినిమా ప్రవేశం మాత్రమే కాదు, జీవితాంతం గుర్తుండిపోయే ఒక మధురమైన జ్ఞాపకం" అని విష్ణు తన ప్రకటనలో పేర్కొన్నారు. తనపై ప్రేక్షకులు చూపించిన ప్రేమాభిమానాలనే తన కుమారుడు అవ్రామ్‌పై కూడా చూపిస్తారని ఆశిస్తున్నట్లు విష్ణు తెలిపారు. "అవ్రామ్ సినీ ప్రయాణం 'కన్నప్ప'తో మొదలైంది. మీ అందరి ఆశీస్సులు వాడికి ఉండాలి" అని ఆయన ఆకాంక్షించారు.





## టీమిండియాలోకి రీఎంట్రీ నా లక్ష్యం..

- భారత జట్టులోకి మళ్లీ రావాలని ఉమేశ్ యాదవ్ ఆకాంక్ష

భారత సీనియర్ ఫాస్ట్ బౌలర్ ఉమేశ్ యాదవ్ మరోసారి జాతీయ జట్టులోకి వచ్చేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం జట్టుకు దూరంగా ఉన్నప్పటికీ, దేశవాళీ క్రికెట్‌లో రాణించి, ఫిట్‌నెస్ నిరూపించుకుని తిరిగి భారత జట్టులో స్థానం సంపాదించేందుకు తీవ్రంగా శ్రమిస్తానని 37 ఏళ్ల ఉమేశ్ స్పష్టం చేశారు. ఉమేశ్ యాదవ్ చివరిసారిగా 2023లో జరిగిన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు తరఫున ఆడారు. ఆ మ్యాచ్‌లో అతను 40 ఓవర్లు బౌలింగ్ చేసి 131 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు మాత్రమే తీశారు. ఆ తర్వాత పేలవ ఫామ్, గాయాలు, యువ బౌలర్ల రాకతో అతనికి జట్టులో అవకాశాలు తగ్గిపోయాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, "టీమిండియాలో మళ్లీ చోటు కోసం ప్రయత్నాలు చేస్తున్నాను. అయితే, నన్ను నేను ఎంపిక చేసుకోలేను కదా?" అంటూ ఉమేశ్ యాదవ్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. "పోటీ క్రికెట్ ఆడి, పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి రావడానికి నా వంతు కృషి చేస్తాను. నేను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పుడు, అసలు భారత జట్టుకు ఆడతానని ఊహించలేదు" అని తన ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు.

తాను సహజసిద్ధమైన ఫాస్ట్ బౌలర్‌నని, చిన్నప్పటి నుంచే వేగంగా బంతులు వేసేవాడినని ఉమేశ్ తెలిపారు. "నేనెప్పుడూ ఏ అకాడమీకి వెళ్లి ప్రత్యేక శిక్షణ తీసుకోలేదు. అందుకే జాతీయ జట్టుకు ఆడతానని అనుకోలేదు. ఎవరో చెబితే నెమ్మదిగా వివిధ టోర్నీలలో ఆడాను. అలా క్రమంగా ఒక బొగ్గుగని కార్మికుడి కుమారుడైన నేను భారత్‌కు ఆడాను. కొన్ని జరగాల్సినవి జరుగుతాయని నేను నమ్ముతాను. ఫాస్ట్ బౌలర్లు సహజంగానే ఉంటారని నేను ఎప్పుడూ చెబుతుంటాను" అని ఉమేశ్ వివరించారు.

## 2026 జూన్ 12న ఇంగ్లండ్, శ్రీలంక మ్యాచ్‌తో టోర్నీ ఆరంభం

క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ 2026 పూర్తి షెడ్యూల్‌ను ఐసీసీ ఈరోజు విడుదల చేసింది. ఈ మెగా టోర్నమెంట్ 2026 జూన్ 12న ఇంగ్లండ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ స్టేడియం లో అంగరంగ వైభవంగా ప్రారంభం కానుంది. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో జరిగే తొలి మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు, శ్రీలంకతో తలపడనుంది. ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు ప్రతిష్ఠాత్మక ట్రోఫీ కోసం పోటీపడతాయి. గతేడాది ఈ ట్రోఫీని న్యూజిలాండ్ జట్టు గెలుచుకున్న విషయం తెలిసిందే. నెల రోజుల పాటు సాగే ఈ క్రికెట్ సమరంలో మొత్తం 33 మ్యాచ్‌లు ఇంగ్లండ్, వేల్స్‌లోని ఏడు వేర్వేరు వేదికలపై జరగనున్నాయి. భారత క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసే భారత్, పాకిస్థాన్ మధ్య గ్రూప్ స్టేజ్ మ్యాచ్ జూన్ 14న జరగనుంది. ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌కు కూడా బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ స్టేడియమే ఆతిథ్యం ఇవ్వనుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుందని ఐసీసీ వర్గాలు తెలిపాయి.

ఇప్పటివరకు టీ20 ఫార్మాట్‌లో భారత్, పాకిస్థాన్ మహిళల జట్లు 15 సార్లు ముఖాముఖి తలపడగా, అందులో 12 సార్లు భారత జట్టే విజయం సాధించింది. ఇరు జట్ల మధ్య చివరిసారిగా 2024 అక్టోబర్ 6న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్‌లో మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో పాకిస్థాన్ మహిళల జట్టుపై భారత మహిళల జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో మరోసారి దాయాదుల పోరు కోసం అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.



## క్విటోవాకు వైల్డ్‌కార్డ్ ఎంట్రీ



డబ్ల్యుటిఎ ర్యాంకింగ్స్‌లో 572వ స్థానంలో ఉన్న రెండుసార్లు వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ విజేత పెట్రా క్విటోవాకు వైల్డ్‌కార్డ్ ఎంట్రీ లభించింది. ఈ మేరకు గ్రాండ్‌స్లామ్ టోర్నీ నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్విటోవా 2011, 2014లో ఆల్ ఇంగ్లండ్ క్లబ్ విజేతగా నిలిచింది. అనంతరం 17నెలల ప్రసూతి సెలవుల కారణంగా రాకెట్ పట్టని క్విటోవా.. గత ఫిబ్రవరిలో తిరిగి మైదానంలోకి దిగింది. మాజీ నంబర్ 2 ర్యాంకర్ అయిన 35ఏళ్ల క్విటోవా.. ఈనెలలో జరిగిన గ్రాస్‌కోర్ట్ టోర్నీలో తొలిరౌండ్‌లోనే ఓటమిపాలైంది. దీంతో గ్రాండ్‌స్లామ్ టోర్నీలో నేరుగా ప్రధాన టోర్నీకి అర్హత సాధించిన రెండో ప్లేయర్ క్విటోవా మాత్రమే. అంతకుముందు పురుషుల సింగిల్స్‌లో బ్రిటన్‌కు చెందిన మాజీ నంబర్‌వన్ ఆటగాడు డాన్ ఎవాన్స్‌కు నేరుగా ఎంట్రీ దక్కింది.

## 13 సిక్సర్లతో మ్యాక్స్‌వెల్.. మెరుపు సెంచరీ



ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ మేజర్ లీగ్ క్రికెట్‌లో మెరుపు సెంచరీ చేశాడు. ఈ లీగ్‌లో మ్యాక్స్‌వెల్ వాషింగ్టన్ ఫ్రీడమ్ తరపున ఆడుతున్నాడు. మంగళవారం రాత్రి టెక్సాస్ సూపర్ కింగ్స్‌పై జరిగిన మ్యాచ్‌లో13 సిక్సర్లతో విధ్వంసకర సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్ మొదటి 33 బంతుల్లో 50 పరుగులు.. మొత్తం 48 బంతుల్లో 100 పరుగులు పూర్తి చేశాడు. మొత్తంగా 52 బంతుల్లో 119 పరుగులు (13 సిక్సర్లు, 7 ఫోర్లు) చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతని స్ట్రైక్ రేట్ 228.84గా నమోదైంది. ఈ ప్రదర్శనతో వాషింగ్టన్ ఫ్రీడమ్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 203 పరుగులు చేసింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ ఛేజింగ్‌లో 20 ఓవర్లలో 7 వికెట్లకు 171 పరుగులు మాత్రమే చేయగలిగిందిజ దీంతో వాషింగ్టన్ ఫ్రీడమ్ 32 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాక్స్‌వెల్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

# నక్కలదిన్నెలో భక్తి శ్రద్దలతో గంగమ్మ జాతర

**- హాజరైన వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్**



**మదనపల్లి - సూర్య వాస్తవం జూన్ 18:** మదనపల్లి పట్టణం 25 వ వార్డు నక్కలదిన్నెలో భక్తి శ్రద్దలతో గంగమ్మ జాతర జరిగింది. ఈ కార్య క్రమానికి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కోరువారి కోరికలను తీర్చే గ్రామ దేవత శ్రీ గంగమ్మ తల్లి దర్శనం చేసుకోవడం సంతోషంగా ఉందని వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తెలిపారు. బుధవారం నక్కలదిన్నె శ్రీ గంగమ్మ జాతర మహోత్సవంలో అంగరంగ వైభవం గా జరగడం తాము అమ్మవారి జాతరలో పాల్గొన్నడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే అమ్మవారికి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తోలుత తాండా ప్రజల ఆరాధ్య దైవం సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అక్కడి నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రదర్శనగా వెళ్ళి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ తండ్రి అనారోగ్యంతో బాధప ుడుతున్న విషయం తెలుసుకుని ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ నాయక్ ఇంట విందు భోజనం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలువిడిగా మాట్లాడి ఎపి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజల స్పందన తెలుసు కున్నారు. పథకాలు అమలులో జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య ప్రజలలో ఎలాంటి చర్చలు జరుగు తున్నాయో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, అమరేంద్ర నాయక్, మంజుల, హరీష్ నాయక్, స్వామి నాయక్, కాలేషా, రాఘవ నాయక్, మహేష్ నాయక్, జబివుల్లా, చరణ్, శ్రీకాంత్, చెన్నా, మహేష్ గ్రానైట్, అబ్దుల్లా, సాదిక్, యాసిన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గోడ కూలడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

**- పడిపోయిన గోడ నిర్మాణా న్ని అడ్డు కుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి : ఇంటి యజమాని వరలక్ష్మి**




**మదనపల్లి - సూర్య వాస్తవం జూన్ 18:** మదనపల్లి పట్టణం జన్మభూమి కాలనీ (వీవర్స్ కాలనీ)లో దాదాపు 25 సంవత్సరాల క్రితం వరలక్ష్మి నిర్మించుకున్న ఇంటి వెనుక గోడ పడిపోవడానికి కారణ మైన ఇంటి వెనుక ఉన్న మరో ఇంటి యజమాని రాజేశ్వరి, కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకో వాలని ఇంటి యజమాని వరలక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపుకృష్ణప్ప పోలీసు అధికారులను కోరారు. బుధ వారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఇంటి యజమాని వరలక్ష్మి ఆమె కూమారుడు తిరుమలేస్ ఏఐటీ యూసీ కార్యాల యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం వరలక్ష్మి అనే నేను ఇంటిని కొనుగోలు చేసిన తరువాత దాదాపు 70 సంవత్సరాల వయసు ఉన్న భార్య భర్తలకు అద్దెకు ఇచ్చారని వరలక్ష్మీ ఇంటి వెనుక ఉన్న మారో ఇంటి యజమాని రాజేశ్వరి తరుచూ తమ ఇంటికి వెనుక ఉన్న గోడకు నీళ్ళు పట్టి వెనుక గోడ పడిపోవడానికి కారణమైందని తెలిపారు. పడిపోయిన ఇంటి గోడ నిర్మాణ పనులు చేస్తుండగా రాజేశ్వరి, కుటుంబ సభ్యులు అడ్డుపడి గోడ నిర్మాణం పనులు చేయడానికి వీలు లేదని అడ్డుపడుతోందని, పై సమస్యపై సోమవారం జిల్లా ఎస్పీ కి సమస్యతో కూడిన వినతిపత్రాన్ని అందజేశామని తెలిపారు. పోలీసు ఉన్నతా ధికారులు ఈ సమస్యపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ పాల్గొన్నారు.

# తోతాపురి మామిడికి ప్రభుత్వ మద్దతు

**- రైతులకి కేజీ కి రూ.4 ప్రోత్సహకం**
**- మామిడి మండీలను పరిశీలించిన జిల్లా ఉద్యాన అధికారి ఎస్ఎస్ వి సుభాషిణి**



**మదనపల్లి - సూర్య వాస్తవం జూన్ 18:** తోతాపురి మామిడికి ప్రభుత్వ మద్దతుతో రైతులకి కేజీకి రూ.4 ప్రోత్సహకం (సబ్సిడీ)ని అందిస్తోందని జిల్లా ఉద్యాన అధికారి ఎస్ఎస్ వి సుభాషిణి తెలిపారు. బుధవారం మదనపల్లి లోని మామిడి మండీలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోతా పురి మామిడ కాయలను కోసి దగ్గర్లో ఉన్న జ్యూస్ ఫ్యాక్టరీకి కానీ లేదా పక్క జిల్లాల జ్యూస్ ఫ్యాక్టరీకి కానీ పంపిస్తే వారికి కేజీకి నాలుగు రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరుగు తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ మద్దతును ఆగస్టు వరకు కొనసాగి స్తుందని కావున రైతులు ఎవరు తొందరపడి పక్వానికి రాని కాయలు కోయవద్దన్నారు. కేవలం పక్వానికి వచ్చిన కాయను మాత్రమే పలు దఫాలుగా కోయాలన్నారు. మొత్తం కాయలు ఒకటే సారి కోయడం వలన జ్యూస్ ఫ్యాక్టరీ దగ్గర రద్దీ పెరిగి కాయలు దించుకోడానికి ఎక్కువ సమయం అవుతుందని కనుక రైతులు సహకరించాలని కోరారు. రైతు నేరుగా ఫ్యాక్టరీకి గాని లేదా మండి దగ్గరకు గానీ, ఎఫ్ పి ఓ వద్దకు కానీ కాయలను తీసుకెళ్లినప్పుడు రైతు తనకి సంబంధించిన 1బి, ఆధార్, ఆధార్ లింక్డ్ బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీస్ డాక్యుమెంట్స్ తో వెళ్ళాలని సూచించారు. అక్కడ డ్యూటీలో ఉన్న అధికారుల ( రెవిన్యూ, అగ్రికల్చర్, హార్టికల్చర్ సహాయకులు) దగ్గర రైతు వివరాలు నమోదు చేయించుకోవాలని, అదే విధంగా ఫ్యాక్టరీ యాజమాన్యం వారు కూడా రైతు వివరాలు, పంట వివరాలు నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర ప్రభుత్వం విడుదల చేసినపుడు నేరుగా రైతు ఖాతా కు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. రైతులు తమ కాయలు కోసే ముందే అనుకూల మైన ఫ్యాక్టరీ, మండి యాజమాన్యంతో ఒకసారి మాట్లాడి, జ్యూస్ ఫ్యాక్టరీ దగ్గర రద్దీ తెలుసుకొని కాయలను కోయడం వలన రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా ఉంటుందన్నారు. ఇతర సమాచారం కోసం మీ గ్రామం లో గల రైతు సేవా కేంద్రాలలో గానీ లేదా ఉద్యాన అధికారులని కానీ సంప్రదించి మీ సందేహాలని నివృత్తి చేసుకొవాలని సూచించారు.

## 15వ రోజుకు చేరిన

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

**- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షకుడు బి వి రమణ మద్దతు**




**మదనపల్లి - సూర్య వాస్తవం జూన్ 18:** మదనపల్లి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం 15 వ రోజుకు చేరింది. మదనపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెకు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షకుడు బి వి రమణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు అన్యాయం చేస్తుందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం నుంచే వచ్చే సంక్షేమ పథకాలు కూడా రాకుండా చేస్తోందన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు వెంటనే తీర్చడంలో ప్రభుత్వం దిగి రాకపోతే 22 వ తేదీన నిర్వహించే మెరుపు సమ్మెలో తమ యూనియన్ కూడా పాల్గొని సమ్మెను ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇంజనీరింగ్ కార్మికుల జేఏసీ అధ్యక్షుడు ఎస్ కె రెడ్డప్ప, జేఏసీ నాయకులు ఎంఎస్ కన్నయ్య, గోపాలకృష్ణ, బాబు, సజాద్, కుమార్, మహేష్ మరియు ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# మునిసిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**- బకాయి వేతనాలు వెంటనే చెలించాలి**
**- సిఐటియు ఆధ్వర్యంలో మునిసిపల్ కమీషనర్ కు వినతి**
**- ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియిన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ బివి రమణ**






**మదనపల్లి - సూర్య వాస్తవం జూన్ 18:** మునిసిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం తో పాటు కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెలించాలని కోరుతూ ఎ.పి.మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు అనుబంధం) తరపున ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియిన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ బివి రమణ ఆధ్వర్యంలో మదనపల్లి మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ కరోనా సమయములో పనిచేసిన కార్మికుల డైలీ వేజ్ కార్మికులు బకాయి వేతనాలు 5 నెలలగా వెండింగులో వున్నాయిని, పలుమార్లు వినతిపత్రాలు అందజేశామని, ఇప్పటి వరకు పెండింగులో వున్న 5 నెలల జీతాలు చెల్లించలేదన్నారు. వాటిని తక్షణమే చెల్లించాలని, జనాభాకు తగ్గట్టుగా ఆధనంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, అపకాస్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఇంటి పత్రాలు మంజూరు చేయాలని, మునిసిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తున్నామని మదనపల్లి మండలం, వెంకప్పకోట గ్రామంలో సర్వే నెంబర్ 13/1, 13/5, 13/6, 14/1,59/1లో ప్లాట్లు కేటాయించారు. పట్టాలు మంజూరు చేయకపోవడం వలన కార్మికులకు ఇళ్ల స్థలాలు అందలేదని, కావున రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని ఇంటి పత్రాలు మంజూరు చేయాలని కోరు తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో పట్టణ కన్వినర్ రామకృష్ణ నాయకులు పాల్గొన్నారు.

# మదనపల్లి మండల వ్యవసాయ అధికారిగా నవీన్ కుమార్ రెడ్డి

**- రైతులతో మమేకమై అవగాహన కల్పిస్తాం**



**మదనపల్లి - సూర్య వాస్తవం జూన్ 18:** మదనపల్లి మండలం వ్యవసాయశాఖ అధికారిగా నవీన్ కుమార్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. మదనపల్లి మండలంలో వ్యవసాయ అధికారిగా పనిచేసిన నాగ ప్రసాద్ వాల్మీకి పురానికి బదిలీ కావడంతో ఆయన స్థానం లో నవీన్ కుమార్ రెడ్డి మదనపల్లి కి రావడం జరిగింది. గతంలో కూడా ఈయన మదనపల్లిలో సేవలందించి రైతులకు సుపరిచితులుగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులతో మమేకమై ప్రభుత్వ ఆదేశాలు మేరకు వారికి సంపూర్ణ అవగాహన కల్పిస్తు వ్యవసాయ క్యాలెండర్ అమలు చేయడానికి కృషి చేస్తామన్నారు. వ్యవసాయంలో సాగు మెలకువలను రైతులకు అందిస్తూ వారికి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధంగా అవగాహన తీసుకువస్తామన్నారు. సిబ్బందితో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు సకాలంలో రైతులకు అవసరమైన సమాచారం అందిస్తామన్నారు.

# పిల్లలను ప్రీస్కూల్లో చేర్పించండి

**- సిడిపిఓ ఉమా శంకరమ్మ**



**రాప్తాడు - సూర్య వాస్తవం జూన్ 18:** మీ పిల్లలను ఫ్రీ స్కూల్లో చేర్పించాలని ఐసి డిఎస్ సిడిపిఓ ఉమా శంకరమ్మ కోరారు. రాప్తాడు మండలం రాప్తాడు గ్రామంలో అంగన్వాడీ సెంటర్-5 లో అంగన్వాడీ పిలుస్తోందిగ్రాడ్యుయేషన్ డే, అక్షరాభ్యాసం కార్యక్రమంను నిర్వహిం చారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా శంకరమ్మ మాట్లాడుతూ గర్భవతులైన మహిళలకు సామూహిక శ్రీమంతాలు సామూహిక ప్రీ స్కూల్ సంసిద్ధత ప్రీస్కూల్ కిట్ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. గర్భవతులకు కాన్పులకు వెళ్ళేటప్పుడు పాటించవలసిన ముఖ్యమైన విషయాలు తెలియజేశారు. కాన్పు అయిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు ఇవ్వాలని వాటి ప్రాముఖ్యత గురించి చెప్పారు. గర్భవతులలో రక్తహీనత లేకుండా ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. రక్తహీనతను ఎలా నివారించాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరత్న అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

### ప్రపంచ యోగా దినోత్సవాన్ని

# విజయవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి-సూర్య వాస్తవం, జూన్ 18:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025లో భాగంగా ఈనెల 21న రాయచోటి, జిల్లా వ్యాప్తంగా జరిగే యోగా కార్యక్రమానికి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నుండి సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, జిల్లా అధికారులు, స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఈవో ఆర్డీలు,మండల ప్రత్యేక అధికారులు, ఆర్ ఐ లు,మండల సర్వేయర్లు, వి ఆర్ ఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్స్, ఎస్పీడీసీఎల్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలు, తదితరులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యోగాంధ్ర కార్యక్రమంలో చేపట్టాల్సిన పనులపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో ప్రత్యక్షంగా రెండు కోట్ల మందితో రాష్ట్రవ్యాప్తంగా యోగా చేసి జూన్ 21న ప్రపంచ రికార్డు నెలకొల్పే విధంగా, తద్వారా యోగ ప్రాముఖ్యతను ప్రజల్లోకి,, ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లే ఉద్దేశంతో పని చేస్తున్నదని అన్నారు. ఇలా చేయాలంటే ప్రతి ఒక్కరూ ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా చూడాలని అన్నారు. యోగా సాధన చేయడం వల్ల ప్రతి ఒక్కరూ మానసికంగా, శారీరకంగా దృఢమై ఆరోగ్యవంతంగా ఉంటారు. యోగ వల్ల ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతుంది. జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో దేశ ప్రధానమంత్రి పాల్గొంటారు.

ఇప్పటికే మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, అలాగే జిల్లా స్థాయిలో యోగ పై శిక్షణ ఇవ్వడం జరిగిందని వారు మండల, గ్రామస్థాయిలో కొంతమంది ఉద్యోగులను గుర్తించి శిక్షణలో ఇవ్వడం జరిగిందని, ఇప్పటికే వెన్యూలను గుర్తించి యోగ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అలాగే



వెన్యూ ఇన్చార్జిలను నియమించడం జరిగిందని రాబోయే మూడు రోజుల్లో మున్సిపాలిటీ మండల గ్రామ స్థాయిలలో ప్రతిరోజు యోగ కార్యక్రమాలు నిర్వహించాలని అలాగే ప్రతి వెన్యూ నందు 150 మందికి తగ్గకుండా చూసుకోవాలని, అలాగే ఇప్పటికే చాలామంది పేర్లు రిజిస్టర్ చేసుకోవడం జరిగిందని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి యోగ జరిగే ప్రదేశాన్ని, యోగ నిర్వహించే సమయాన్ని వారికి తెలియజేసే విధంగా చూడాలని అలా చేస్తే యోగ జరిగే ప్రదేశం వారికి తెలుస్తుందని జూన్ 21న యోగాంధ్ర-2025 ప్రోగ్రాంను విజయవంతం చేయడానికి వీలవుతుందని అన్నారు. అలాగే జూన్ 21వ తేదీన జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి ఉదయం 7 గంటల నుండి 7.45 గంటల వరకు విశాఖపట్నంలో నిర్వహించడం జరుగుతుందని అదే సమయానికి జిల్లా స్థాయిలో యోగాంధ్ర కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కార్యక్రమం జరుగుతున్న సమయంలో కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అందరూ కవర్ అయ్యే విధంగా ఫోటోలను, వీడియోలను తీసి యాప్‌లో క్యాప్చర్ చేసుకొని కార్యక్రమం పూర్తయిన వెంటనే ఎనిమిది గంటలకల్లా ఫోటోలను, వీడియోలను అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. యోగా కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జూన్ 19న హార్సిలీ హిల్స్ నందు నిర్వహించే యోగా ప్రోగ్రాంకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవా లని మదనపల్లి సబ్ కలెక్టర్కు సూచించారు. ఈనెల 21న జరిగే యోగ కార్యక్రమానికి పట్టణ,మండల, గ్రామస్థాయి లో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులను ప్రతి ఒక్కరినిఆహ్వానించి పాల్గొనే విధంగా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డీఓ, ఏడి సర్వే, డి ఎం హెచ్ ఓ, వ్యవసాయ శాఖ ఏడి, జిల్లా అధికారులు, స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం అలిపిరి టోల్ ప్లాజా పునరుద్ధరణ

**- టిటిడి ఈవో జె .శ్యామల రావు**



**తిరుమల-సూర్య వాస్తవం, జూన్ 18:**

తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆధునిక సౌకర్యాలతో అలిపిరి టోల్ ప్లాజా ను పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు తెలిపారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో అలిపిరి చెక్ పాయింట్ పునరుద్ధరణ, భద్రత పెంపుపై టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఈవో బుధవారం సమీక్ష నిర్వహించారు.ముందుగా అలిపిరి టోల్ ప్లాజా వద్ద ఆధునిక సౌకర్యాలు, పటిష్ట భద్రత తదితర అంశాలపై జిఎంఆర్ గ్రూప్‌కు చెందిన రాక్సా సంస్థ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. భక్తుల చెకింగ్, లగేజీ స్కానింగ్‌కి ప్రస్తుతం తీసుకుంటున్న సమయం, దాని వల్ల వస్తున్న సమస్యలపై అధికారులతో చర్చించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా వేగంగా వాహనాలు, లగేజీ స్కానింగ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని జీఎంఆర్ అనుబంధ సంస్థ అయిన రాక్సా సంస్థ ప్రతినిధులకు ఈవో సూచించారు.

అలిపిరి చెక్ పాయింట్ వద్ద చెకింగ్ సమయాన్ని తగ్గించేందుకు దీర్ఘకాలిక, స్వల్ప కాలిక పరిష్కార మార్గాలను సూచించాలని కోరారు. టిటిడి విజిలెన్స్ విభాగం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని భక్తుల లగేజీ, వాహనాల స్కానింగ్‌లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఈవో ఆదేశించారు.

కొన్ని ముఖ్యాంశాలు: తనిఖీ సమయంలో క్రాస్ ఓవర్‌లను నివారించేందుకు చర్యలు, ఉన్న లగేజ్ స్కానర్‌ల స్థానంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్కానర్లు ఏర్పాటు .

లగేజ్ స్కానింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు లగేజ్ స్కానర్‌లను పెంచాలి. లగేజ్ కన్వేయర్ బెల్ట్‌ల ను పెంచి భద్రతా తనిఖీలో ఎక్కువ సమయాన్ని నివారించే అంశం పరిశీలన, అలిపిరి టోల్ ప్లాజాలోని చివరి రెండు భద్రతా లేన్‌లలో మరింత మంది భద్రతా సిబ్బంది నియామకం .రాబోయే రెండు దశాబ్దాల పాటు భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక భద్రతా అంశాల ప్రతిపాదనలు సూచించాలని రాక్సా ప్రతినిధులను ఈవో కోరారు. ఈ కార్యక్రమంలో రాక్సా సీఈవో అమిత్ దార్, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీ కృష్ణ, సీఈ సత్యనారాయణ, ఈఈ వేణు గోపాల్, ఐటీ జీఎం శేషారెడ్డి, వీజీవోలు సదాలక్ష్మి, శ్రీరామ్ కుమార్,సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్దే అందరి అజెండా కావాలి

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**
**- ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు చేపడదాం: మేయర్ డాక్టర్ శిరీష**
**- అన్నివార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నాం :కమిషనర్ ఎన్.మౌర్య**







**తిరుపతి -సూర్య వాస్తవం, జూన్ 18:** నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే మనందరి అజెండాగా ముందుకు నడుద్దామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్పొరేటర్లకు, అధికారులకు పిలుపునిచ్చారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన జరగగా కమిషనర్ ఎన్.మౌర్య అజెండాను ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొని పలు అంశాలపై చర్చించి అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. నగరంలోని ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తున్న ప్రకాశం పార్కు, వినాయక సాగర్ నిర్వహణకు కావలసిన నిధుల మంజూరుకు ఆమోదం తెలిపారు. వర్షాల నేపథ్యంలో నగరంలోని ప్రధాన కాలువల్లో చెత్త, మట్టి తొలగించేందుకు, ఆయా వార్డుల్లో కమిషనర్ పర్యటనలో వచ్చిన సమస్యలు, కార్పొరేటర్ల వినతి మేరకు సి.సి.రోడ్ల ఏర్పాటుకు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి, వర్షపు నీరు సజావుగా వెళ్లేందుకు కాలువల నిర్మాణానికి, అధికారుల అద్దె వాహనాలకు, వీధి దీపాల విభాగంలో ఔట్ సోర్సింగ్ పై పని చేస్తున్న 38 మందికి మూడు వేల రూపాయల వంతున అదనంగా ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణం నిధుల కొరకు నగరంలోని బస్టాండ్ సమీపంలోని మున్సిపల్ స్థలం విక్రయం వాయిదా వేశారు, అలాగే హెల్త్ అసిస్టెంట్ పోస్టుల వ్యవహారం కోర్టులో ఉన్నందున రెండు అంశాలను వాయిదా వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం నిధుల లేక ఆగిపోయిందని, మున్సిపల్ కార్పోరేషన్ కు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను విక్రయించి పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఈ కమిటీ పదిహేను రోజుల్లో నివేదిక సిద్ధం చేశాక మరోసారి కౌన్సిల్ సమా వేశమై నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే అభివృద్ధి పనులు చేద్దామని అన్నారు. సి.ఓ.సి. భవనం నిర్మాణానికి కావలసిన నిధుల సేకరణకు స్థలాలు విక్రయిం చకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టాలని అన్నారు. కమిషనర్.మౌర్య మాట్లాడుతూ నగరంలో అన్ని వార్డుల్లో పర్యటించినప్పుడు వచ్చిన సమస్యలు, కార్పొరేటర్ల వినతుల మేరకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఇందుకు అందరూ సహకరించాలని అన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు అందరి సహకారంతో ముందుకు వెళదామని అన్నారు.

## ప్రభుత్వ సహకారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

**- టిడిపి కౌన్సిలర్ జాకీర్ అహ్మద్**



**కుప్పం-సూర్య వాస్తవం, జూన్ 18:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న తల్లికి వందనం పథకాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ నాయకుడు కుప్పం 18వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ జాకీర్ అహ్మద్ అన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి సమున్నత స్థాయికి చేరుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ "విద్యార్థి మిత్ర" కిట్ల పంపిణీలో భాగంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్ఎస్ పేట జడ్పీ ఉన్నత ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్య ఎదురైనా తనకు తెలియజేయాలని ఆ సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన విద్యార్థులకు నోటు పుస్తకాలు, టెక్స్ట్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల చైర్మెన్ అల్లాబకష్, వైస్ చైర్మన్ అజ్మత్, కో ఆప్షన్ మెంబర్లు ఖాసీం, జాలు, షామీర్, ప్రధానోపాధ్యాయులు మోహన్ సింగ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించనరాష్ట్ర మంత్రి



**రాయచోటి/విశాఖపట్నం-సూర్య వాస్తవం, జూన్ 18:**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి ఇటీవల స్వర్గస్తులైన మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు రాష్ట్రరవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లా సింహాచలం మంచికి మారుపేరని విశాఖ-2 ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారని ఈ సం దర్భంగా ఆయన సేవలను గుర్తుచేసారు.పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, పల్లా సింహాచలం మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## ఆరోగ్యవరం మెడికల్ సెంటర్‌కు విద్యుత్ పునరుద్ధరణ



**మదనపల్లె -సూర్య వాస్తవం, జూన్ 18:** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ కు ట్రాన్స్ కో అధికారులు మంగళవారం కరెంటు సరఫరా ఆపేసిన సంగతి పాఠకులకు తెలిసిందే. అంధకారంలో ఆరోగ్యవరం అన్న కథనంపై వెంటనే స్పందించిన రాయలసీమ బిషప్ రెవ డా పి.ఐజాక్ వరప్రసాద్ ఆరోగ్యవరం మెడికల్ సెంటర్, అక్కడి ప్రజల సమస్యకు పరిష్కారం చూపించారు. తక్షణమే 90లక్షల విద్యుత్ బకాయిలో 20లక్షలు వెంటనే చెల్లించి, ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ కు విద్యుత్ సరఫరాను పునరుద్ధరణ చేయించారు. విడతల వారీగా మరో 70 లక్షల కూడా చెల్లిస్తామని తెలిపారు.

## వాలీబాల్ టోర్నీ విజేతలకు ప్రైజ్ మనీ పంపిణీ



**రాయచోటి-సూర్య వాస్తవం,జూన్18:** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం పరిధిలోని నూలివీడు గ్రామంలో యువత ఉత్సాహాన్నిపెంపొందించేందుకు వెంకట శివారెడ్డి, రాజేష్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు, టిడిపి యువ నాయకులు నిశ్చల్ నాగిరెడ్డి ప్రైజ్ మనీ అందజేశారు.ఈ సందర్భంగా విజేత విద్యార్థులకు రూ.10,116 బహుమతిని ప్రదానం చేశారు. యువతలో క్రీడా స్ఫూర్తిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించా మని నిర్వాహకులు తెలిపారు. ఆటగాళ్లను అభినందించిన నిశ్చల్ నాగిరెడ్డి మరింత ఉన్నత స్థాయిలో ప్రదర్శన కనబర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువులు యువ క్రీడాకా రులు పాల్గొన్నారు.

## ఏపీ సీడ్స్ గోడౌన్ తనిఖీ



**దోన్- సూర్య వాస్తవం, జూన్ 18 :** విజయనగరం లోని ఏపి సీడ్స్ ఆఫిస్ మరియు గోడౌన్ ను బుధవారం రోజున సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో విజయనగరం సీడ్స్ మెనేజర్ పద్మ , శ్రీకాకుళం జిల్లా సీడ్స్ మేనేజర్ బాలకృష్ణ , సెక్షన్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ అజీజ్ మరియు సీడ్స్ అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో కొత్త రేషన్ కార్డులపై రాష్ట్ర వ్యాప్తంగా సర్వే







**అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 18:** ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో కొత్త రేషన్ కార్డుపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సర్వే చేయిస్తోంది. ఈ-కేవైసీ నమోదుతో కొత్త రేషన్ కార్డులను ఇవ్వనుంది. ఈ సర్వే ఆధారంగా బోగస్ రేషన్ కార్డులను ఏరివేసే పనిలో ప్రభుత్వం ఉంది. అర్హులైన వారికే కొత్త రేషన్ కార్డులు జారీ చేయనుంది. రేషన్ కార్డులు ఉన్న వారికి బియ్యం, చక్కెర, కందిపప్పు వంటివి అందిస్తోంది. గత నెల నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తోంది.

## అమ్మన్ ట్రై కంపెనీ వాహనాల అడ్డగింత



**పెళ్లకూరు, సూర్యా వాస్తవం, జూన్ 18:** పెళ్లకూరు మండల పరిధిలోని శిరసనంబేడు గ్రామం రహదారిని అమ్మన్ ట్రై కంపెనీకి చెందిన భారీ వాహనాలు నిత్యం రాకపోకల కోసం వినియోగిస్తున్నాయి. అధిక లోడ్‌తో ప్రయాణించే ఈ వాహనాల వల్ల రహదారి పాక్షికంగా దెబ్బతింది. కంపెనీకి జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 71) నుండి డబుల్ రహదారి ద్వారా ప్రయాణించే సౌకర్యం ఉన్నా కూడా, ప్రజల దైనందిన వాడుకలోని రహదారిని బలవంతంగా వినియోగిస్తుండటంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రోజు ఉప తహసీల్దార్ యువరాజు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సంస్థ వాహనాలను అడ్డుకున్నారు. ఈ రహదారి పక్కనే పలు గ్రామాల ప్రజలు, స్కూలు విద్యార్థులు ఆటోలు, వ్యాన్లలో ప్రయాణిస్తున్నా, కంపెనీ వాహనాలు పక్కకు తలిపించకుండా ఎదురుగా రావడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని గ్రామస్థులు వాపోయారు. ఇప్పటికైనా సంస్థ యాజమాన్యం స్పందించి, రహదారిని వెడల్పు చేసి రాకపోకలు కొనసాగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి ఆయకట్టు మాజీ అధ్యక్షుడు పేరం రమేష్ నాయుడు, తెలుగుదేశం యువ నాయకుడు వేలూరు కళ్యాణ్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్ సమీక్ష



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 18 :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి బుధవారం సాయంత్రం రెవెన్యూ సెక్టార్ పై ఆర్డీఓలు, తహసీల్దార్ లు, మండల సర్వేయర్లు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయా గ్రామాల్లో రీ సర్వే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎన్.హెచ్544 భూసేకరణ పనులను త్వరితగతన పూర్తి చేయాలన్నారు. ఏపీ సేవా సర్వీసెస్, మీసేవ సర్వీసెస్ నిర్ణీత సమయంలో విచారణ చేసి వాటిని పరిష్కరించాలన్నారు. లక్ష్యం మేరకు నీటి పన్ను వసూలు చేయాలని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. హౌస్ సైట్ కు సంబంధించి కొత్త దరఖాస్తులను పరిశీలన చేసి లబ్ధిదారులు ఎంపిక చేయాలని, ఈ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



### యోగాతో మనిషికి

## మానసిక ఒత్తిడి దూరం

**- యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, పల్లె సింధూర రెడ్డి**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 18 :** యోగాతోనే మనిషికి ఒత్తిడి తొలగి మానసిక ప్రశాంతత లభిస్తుందని అనంతపురం, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, పల్లె సింధూర రెడ్డిలు పేర్కొన్నారు. అనంతపురం ఆలమూరు రోడ్డు సమీపంలోని పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి గారితో పాటు ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి,దగ్గుపాటి ప్రసాద్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ యోగాతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. ఈనెల 21న ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో విశాఖపట్నంలో 5 లక్షల మందితో యోగా డే కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తోందని ఇది ప్రపంచ రికార్డుగా చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లకు మందికిపైగా ఈ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమం ఏపీ చరిత్ర సృష్టిస్తుందని అన్నారు. యోగాంధ్రతో మనిషి ఆరోగ్యాన్ని పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి ,ప్రిన్సిపల్ సుబ్బారావు మన్మధేశ్వర్ రెడ్డి రమేష్ బాబు సంతోష్ కుమార్ ,శ్రీధర్ ,ప్రకాష్ , చంద్రశేఖర్ రెడ్డి , రఘు తో పాటు ఉద్యోగులు విద్యార్థులు అనంతపురం నగర స్థానిక ప్రజా ప్రతినిధులు ,యోగ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన




**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, జూన్ 18:** అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం చిన్నమండెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఈ రోజు నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ స్టాల్‌ను జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (డీ.పీ.యం) బి. వెంకట మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన యూనిట్ పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఇలాంటి సమాచారం కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.తరువాత ఆయన ఏపీసీఎన్ఎఫ్ క్యాడర్లు- యూనిట్ ఇన్‌చార్జ్‌లు, ఐసీఆర్‌పీలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం ప్రగతి పైన రివ్యూ చేశారు. ముఖ్యంగా ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని ప్రతి రైతు అమలు చేయాలని పిలుపునిచ్చారు.మామిడి తోటలలో 30 రకాల పంట విత్తనాలను కలిపి విత్తడం వలన నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, జీవవైవిధ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది. పీఎండీఎస్ వేసుకోవడం వలన దున్నే ఖర్చులు తగ్గుతుంది, నేలలో తేమశాతం పట్టిఉంచుతుంది, నేలను కోతకు గురికాకుండా చేస్తుంది. పీఎండీఎస్‌లను మిత్ర పురుగులు పెరిగి శత్రు పురుగులను అరికడుతుంది, పశువులకు మేతగా కూడా ఉపయోగపడుతుంది. అలానే వేరుశనగ పంటలో అంతర పంటలుగా కందులు , అలసందలు, అనప, అముదం, జీవ వైవిధ్య పంటలుగా 20 రకాల విత్తనాలను విత్తాలని ఆయన సూచించారు. ఇవి వర్షభవ పరిస్థితిలో వేరుశనగ పంట నుండి దిగుబడి రాకపోయినా అంతర పంటల ద్వారా అదనపు ఆదాయాన్ని రైతులకు కలిగిస్తాయని, ప్రధాన పంటకు పురుగులు, తెగుళ్లు రాకుండా అరికడతాయి అని వివరించారు. అలానే గట్ల వెంబడి కంచే పంటలుగా జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలను వేసుకొని పంటలను పురుగుల నుండి రక్షించుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంటీఎల్ చందు రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాసులు, పద్మావతి, ఇంటర్న్లు, యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు. తరువాత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులకు సలహాలు ఇచ్చారు. గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేసి, రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా ప్రతి వ్యవసాయ కుటుంబం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలంటూ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. వెంకట మోహన్ గారు పిలుపునిచ్చారు.

## వైసిపి రాష్ట్ర ఎస్‌టి సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా అరుణ బాయి

**యర్రగొండపాలెం - సూర్య వాస్తవం, జూన్ 18:** యర్రగొండపాలెం పంచాయతీ సర్పంచి రామావత్ అరుణ బాయిని వైసిపి రాష్ట్ర ఎస్సి సెల్ వైస్‌ప్రెసిడెంట్‌గా పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం అరుణబాయిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి నిరంతరం శ్రమించేలా ముందుండాలన్నారు. అప్పజెప్పిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, మాజీ కన్వీనర్ కొప్పర్తి ఓబుల్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, కోటిరెడ్డి,నాగార్జున్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాకిట్లు పంపిణీ



**హిందూపురం-సూర్య వాస్తవం, జూన్ 18:** పట్టణంలోని మునిసిపల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యా కిట్లను బుధవారం మునిసిపల్ ఛైర్మన్ రమేష్ అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన యూనిఫాం, పుస్తకాలు, బెల్ట్, బూట్లు అందజేసు న్నామన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి విద్యార్థులకు అందిస్తున్న కిట్లు ఎంతో నాణ్యతగా ఉన్నాయన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మం చిపేరు తీసుకురావాలన్నారు. ధర్మపురంలోని దుర్గాబాయే దేశ్ ముఖ్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో విద్యాకిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అయూబ్, ఎంఈఓ గంగప్ప, హెచ్ఎం పెన్నోబుళం, సూర్యనారాయణ, ప్రసన్నలక్ష్మి, సిద్దగిరి శ్రీనివాసులు, విద్యాకమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

## పాఠశాల విలీనాన్ని వెంటనే విరమించాలి



**పెళ్లకూరు-సూర్యా వాస్తవం, జూన్ 18:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని రావులపాడు గ్రామ ప్రజలు తమ గ్రామంలోని ప్రాథ మిక పాఠశాలను భీమవరం పాఠశాలలో విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయా న్ని తీవ్రంగా వ్యతిరేకి స్తున్నారు. ఈ మేరకు గ్రామస్థులు, ముఖ్యంగా తల్లిదండ్రులు, పాఠశాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. రావులపాడు రైతు విభాగ ఉపాధ్యక్షుడు కె.వి.నాయుడు మాట్లాడుతూ, "పిల్లలను చదువు కోసం రోజూ ఐదు కిలోమీటర్లు దూరమైన భీమవరం పాఠశాలకి పంపడం చాలా కష్టమైన విషయం. మార్గమధ్యలో పొలాలు, వాగులు ఉండటంతో పిల్లలకి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయంగా జాతీయ రహదారిపైన నాలుగు కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సి వస్తుంది. ఆ మార్గంలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండటం వల్ల ప్రమాద భయంతో ఉన్నాం," అని వివరించారు. తల్లిదండ్రులు ఎక్కువగా కూలీ పనులకు వెళ్తుండటంతో పిల్లలను స్వయంగా పాఠశాలకు తీసుకెళ్లడం కష్టమవుతోందని వాపోయారు. "పాఠశాలను మూసేస్తే, మా పిల్లలు చదువుకు దూరమవుతారు. ఇది చాలా బాధాకరం," అని తల్లిదండ్రులు పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, సంబంధిత అధికారులు పరిశీలన చేసి పాఠశాల విలీనాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం..!

**- అనంతపురం మున్సిపల్ కమిషనర్**

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 18:** మట్టి వినాయకుడిని పూజిద్దాం, పర్యావరణాన్ని రక్షి ద్దాం అని తెలిపారు అనంతపురం మున్సిపల్ కమిషనర్ . రానున్న వినాయక చవతి పండుగ సందర్భంగా విగ్రహ తయారీదారులు రసాయనాలతో చేసిన వినాయక ప్రతిమలు కాకుండా మట్టి వినాయకులను మాత్రమే తయారు చేయాలని ఆయన కోరారు. విగ్రహాల తయారీదారులు, హస్త కళాకారులను ఉద్దేశించి ఆయన బుధవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేశారు. పర్యావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టితో చేసిన వినాయకుల ప్రతిమలు మాత్రమే తయారు చేయాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ధర్మకోల్డ్ వాడకుండా విషపూరితమైన కెమికల్స్ పదార్థాలను ఉపయోగించకూడదని ఆయన తెలియజేశారు. ప్రజలందరూ మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణ రక్షించుకుందాం అన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వినాయక చవితి పండుగ జరుపుకోవాలని ఆయన కోరారు. అందుకు భిన్నంగా మట్టి విగ్రహాలు కాకుండా పర్యావరణ హానికర పదార్థాలతో విగ్రహాలను తయారుచేసిన లేదా విగ్రహాలు అమ్మిన ప్రజారోగ్య చట్ట ప్రకారం తగు అపరాధ రుసుము వసూళ్లు చేయడమే కాకుండా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.ద

## కూలీలకు వేతన బకాయిలు చెల్లించాలి



**మర్రిపూడి - సూర్య వాస్తవం, జూన్ 18:** ఉపాధి కూలీలకు వెంటనే వేతన బకాయిలు విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కెజి.మస్తాన్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 6 వారాల నుంచి తమకు వేతనాలు రాలేదని తెలిపారు. వేతనాలు ఇవ్వకపోతే వారు ఎలా జీవించాలని ప్రశ్నించారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పని చేసిన 15 రోజులకు ఒక్కసారి వేతనాలు చెల్లించాలన్నారు. ఆలస్యమైతే వడ్డీతో కలిపి వేతనాలు ఇవ్వాలని చట్టం చెబుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపాధి కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఎండలు తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. వేసవి తీవ్రతకు వడదెబ్బ తగిలి కూలీలు ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందన్నారు. కూలీలు పనిచేసే ప్రాంతాలలో నీడ కోసం పట్టలు, మంచినీరు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన విధంగా పారా పలుగు,తట్ట ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేసవిలో కూలీలకు ప్రత్యేకంగా సమ్మర్ అలవెన్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే సునీత



**రాప్తాడు- సూర్య వాస్తవం, జూన్ 18:** రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం కలికివాండ్లపల్లి గ్రామానికి చెందిన భార్యా భర్తలైన ఎనుముల ముసలప్ప, ఎనుముల ముత్యాలమ్మ దంపతులు గత వారంలో దాదులూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురం నగరంలోని సవీర హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా వెళ్లి పరామర్శించారు. వైద్యులతో వారి ఆరోగ్య పరిస్థితిపై చర్చించి మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. ఆర్థిక సహాయం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## వరి సాగులో నల్లి నివారణకు జాగ్రత్తలు పాటించాలి



**నాయుడుపేట-సూర్య వాస్తవం, జూన్ 18:** ఎడగారు వరి సాగులో నల్లి నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏనాగార్జునసాగర్ సూచించారు. బుధవారం నాయుడుపేట మం డలంలోని అన్నమేడు, పుదూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ నాగార్జున సాగర్ ఏడగారు వరి సాగులో నల్లి నివారణకు తీసువలసిన జాగ్రత్తలు వివరించారు. నల్లి సోకిన వరి పైరు ఆకులు తెల్లగా మారిపోయి ఆకులు పైన తెల్లటి చుక్కలు ఏర్పడుతాయని తెలిపారు. దీని నివారణకు ఓబేరాన్,ఓమిటీ, ప్రొఫైనోఫోస్ వంటి మందులు పిచికారి చేయాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్,పలువురు రైతులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు




**రాప్తాడు-సూర్య వాస్తవం, జూన్ 18:** రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈ నెలలో పాఠశాల నుండి బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థుల సమక్షంలో సత్కరించి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాప్తాడు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జి. లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు టి.రాజేశ్వరి మాట్లాడుతూ దాదాపు 8 సంవత్సరాలుగా ఈ పాఠశాలకు విశేష సేవలు అందించి పాఠశాలను ఉన్నత స్థాయిలో ఉంచి, పాఠశాల నుంచి ఇతర పాఠశాలకు వెళ్తున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులు గౌరవించుకున్నారు. అదేవిధంగా ఈ పాఠశాలకు బదిలీపైన విచ్చేసిన నూతన ఉపాధ్యాయులు అందరికీ స్వాగతం తెలియజేశారు. రాప్తాడు పాఠశాల నుంచి ప్రధాన ఉపాధ్యాయులు సాంబశివుడు పదోన్నతి పొంది బ్రహ్మసముద్రం మండలానికి వెళ్లారు. సైన్సు ఉపాధ్యాయులు పి.వెంకట నరసింహులు తెలుగు ఉపాధ్యాయులు పి.సాయి ప్రసాద్, పిడి ఎన్ .కేశవమూర్తి హిందీ ఎస్ హర్షద్ హుస్సేన్ ఫిజికల్ సైన్స్ బి.ఉమాదేవి బయాలజీ ఏ.అనురాధ బయాలజీ జి.రమేష్ గణితం గోపాల్ రెడ్డి జిల్లాలోని వివిధ పాఠశాలలకు బదిలీ పై వెళ్లారు.

## క్రిస్టల్ ఫర్నిటెక్ షాప్‌ను ప్రారంభించిన ఎన్ఎండీ ఫిరోజ్



**నంద్యాల - సూర్య వాస్తవం, జూన్ 18:** నంద్యాల పద్మావతి నగర్ లో గల శ్రీ కృష్ణ మందిరం వద్ద క్రిస్టల్ ఫర్నిటెక్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ఎక్కడ తగ్గకుండా అత్యాధునిక ఫర్నిచర్ పరికరాలతో నంద్యాల ప్రజలకు నాణ్యమైన ఫర్నిచర్ అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. నంద్యాల ప్రజలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతూ నిర్వాహకులు షేక్ షబ్బీర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**





**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, జూన్ 18:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025 లో భాగంగా... ఈనెల 21న రాయచోటి మరియు జిల్లా వ్యాప్తంగా జరిగే యోగా కార్యక్రమానికి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నుండి సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, జిల్లా అధికారులు, స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఈవో ఆర్డీలు,మండల ప్రత్యేక అధికారులు, ఆర్ ఐ లు,మండల సర్వేయర్లు, వి ఆర్ ఓ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్స్, ఎస్పీడీసీఎల్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలు, తదితరులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యోగాంధ్ర కార్యక్రమంలో చేపట్టాల్సిన పనులపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో ప్రత్యక్షంగా రెండు కోట్ల మందితో రాష్ట్రవ్యాప్తంగా యోగా చేసి జూన్ 21న ప్రపంచ రికార్డు నెలకొల్పే విధంగా, తద్వారా యోగ ప్రాముఖ్యతను ప్రజల్లోకి, మరియు ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లే ఉద్దేశంతో పనిచేస్తున్నదని అన్నారు. ఇలా చేయాలంటే ప్రతి ఒక్కరూ ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా చూడాలని అన్నారు. యోగా సాధన చేయడం వల్ల ప్రతి ఒక్కరూ మానసికంగా, శారీరకంగా దృఢమై ఆరోగ్యవంతంగా ఉంటారు. యోగ వల్ల ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతుంది. జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో దేశ ప్రధానమంత్రి పాల్గొంటారు. ఇప్పటికే మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, అలాగే జిల్లా స్థాయిలో యోగ పై శిక్షణ ఇవ్వడం జరిగిందని వారు మండల, గ్రామస్థాయిలో కొంతమంది ఉద్యోగులను గుర్తించి శిక్షణలో ఇవ్వడం జరిగిందని, ఇప్పటికే వెన్యూలను గుర్తించి యోగ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అలాగే వెన్యూ ఇన్చార్జిలను నియమించడం జరిగిందని రాబోయే మూడు రోజుల్లో మున్సిపాలిటీ మండల గ్రామ స్థాయిలలో ప్రతిరోజు యోగ కార్యక్రమాలు నిర్వహించాలని అలాగే ప్రతి వెన్యూ నందు 150 మందికి తగ్గకుండా చూసుకోవాలని, అలాగే ఇప్పటికే చాలామంది పేర్లు రిజిస్టర్ చేసుకోవడం జరిగిందని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి యోగ జరిగే ప్రదేశాన్ని, యోగ నిర్వహించే సమయాన్ని వారికి తెలియజేసే విధంగా చూడాలని అలా చేస్తే యోగ జరిగే ప్రదేశం వారికి తెలుస్తుందని జూన్ 21వ తేదీన యోగాంధ్ర-2025 ప్రోగ్రాంను విజయవంతం చేయడానికి వీలవుతుందని అన్నారు. అలాగే జూన్ 21వ తేదీన జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి ఉదయం 7 గంటల నుండి 7.45 గంటల వరకు విశాఖపట్నం నందు నిర్వహించడం జరుగుతుందని అదే సమయానికి జిల్లా స్థాయిలో యోగాంధ్ర కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కార్యక్రమం జరుగుతున్న సమయంలో కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అందరూ కవర్ అయ్యే విధంగా ఫోటోలను, వీడియోలను తీసి యాప్ నందు క్యాప్చర్ చేసుకొని కార్యక్రమం పూర్తయిన వెంటనే ఎనిమిది గంటలకల్లా ఫోటోలను, వీడియోలను అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జూన్ 19న హార్సిలీ హిల్స్ నందు నిర్వహించే యోగా ప్రోగ్రాంకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని మదనపల్లి సబ్ కలెక్టర్కు సూచించారు. 21న జరిగే యోగ కార్యక్రమానికి పట్టణ,మండల, గ్రామస్థాయిలో ఉన్నటు వంటి ప్రజా ప్రతినిధులను ప్రతి ఒక్కరిని ఆహ్వానించి పాల్గొనే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డీఓ, ఏడి సర్వే, డి ఎం హెచ్ ఓ, వ్యవసాయ శాఖ ఏడి, జిల్లా అధికారులు, స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై అత్యాచారాలను అరికట్టాలి



**తాడిపత్రి -సూర్య వాస్తవం, జూన్ 18:** బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలపై మహిళలపై, పసిబిడ్డలపై అత్యాచారాలు, హత్యలను ఖండిస్తూ ఈరోజు కలెక్టర్ ఆఫీస్ ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి మహిళలపై పసిపిల్లలపై అత్యాచారాలను ప్రభుత్వం అధికారులు నిరోధించాలని కలెక్టర్ కు మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ ధర్నాకు మద్దతుగా ప్రజాస్వామిక వాదులు వామపక్ష, ప్రజా సంఘాలు పాల్గొని తమన్న నిరసన గళాన్ని వినిపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనర్ బాలికల మీద జరిగిన అత్యాచార, హత్య సంఘటనల పై నిరసన చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకి, బాధిత కుటుంబాలకు ఏ విధమైన న్యాయం చేస్తుందో ఇంతవరకు వెల్లడించకపోవడం బాధాకరమైన అంశం ఏదేమైనా ప్రభుత్వం వెంటనే స్పందించి హత్యాచారాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేయడం జరిగింది దాడులకు, అత్యాచారాలకు, హత్యలకు కారుకులైన నిందితుల ను కఠినంగా శిక్షించాలిఅత్యాచారాలకు కారణమవుతున్న అశ్లీల చిత్రాలు, నెట్ కంటెంట్లను పాశ్చాత్య విష సంస్కృతిని వెంటనే నిషేధించాలి. ప్రభుత్వం వెంటనే మద్యం నిషేధాన్ని ప్రకటించి అమలు చేయాలి బాధిత కుటుంబాలకు తక్షణ సహాయార్థం ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం అందించాలిబాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలిప్రభుత్వం వెంటనే వారికి పది ఎకరాల వ్యవసాయ సాగు భూమిని కేటాయించాలిఇంటి స్థలం పక్కా గృహం మంజూరు చేయాలిపై డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని చేయాలని. మహిళలకు రక్షణ కల్పించాలని విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిచేయడం జరిగినది. ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు సహాయ కార్యదర్శి పీ. కిష్ట పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరనారప్ప. ఐ ఎఫ్ టి యూ జిల్లా కార్యదర్శి సురేష్,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కొడవండ్ల నరేష్, రాయలసీమ విద్యావంతులు వేదిక వెంకటేష్. ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ సాకే హరి,పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి బండారు శంకర్,దావీదు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు

# చెక్కభజన కళాకారులను ప్రభుత్వం గుర్తించాలి



**తాడిపత్రి - సూర్య వాస్తవం, జూన్ 18:** కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం ఆరో వార్షికోత్సవం సందర్భంగా జులై 22వ తేది న నార్పల మండల కేంద్రంలో జరగనున్నాయని ఆ సంఘానికి సంబంధించిన బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశర్ల హరి కరపత్రంలో విడుదల చేయడ మైనది ఆవిర్భావ వార్షిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రచర్ల హరి ని ఆహ్వానించడం జరిగిందని సందర్భంగా చంద్రాచెర్ల హరి మాట్లాడుతూ వందల సంవత్సరాల గల ప్రాచీన కళారూపమై న ఈ చెక్కభజన రామాయణం మహాభారత ఇతిహాసాలను పురాణాలను సంవత్సరాలుగా భారతదేశంలో శ్రమ నుండి పుట్టిన ఆటపాట మాట భాష నృత్యం భజనలు నిజానికి తెలియజేయడంలో సమస్యలపై గళం విప్పుతూ పదం పాడుతూ గజ్జ కట్టి అడుగులేస్తున్న చెక్కభజన కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి. చెక్కభజన కళాకారులు దేవుడు పాటైనా దేశభక్తి పాటైనా జన చైతన్య గీతమైన ప్రజలకు మానసిక ఆనందమే గాక ఆయా సమస్యలపై పల్లెల్లో అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తూ రాయలసీమలో అనంతపురం సత్య సాయి కర్నూలు కడప చిత్తూరు జిల్లాలో ఉన్న ఎందరో చెక్కభజన గురువులు అనేకమంది కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో వివరిస్తూ ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించి సౌండ్ సిస్టం వాయిద్యాలకు రాయితీ కల్పించాలని వారికి పెన్షన్ మంజూరు చేయాలని ఇళ్ల స్థలాలు తో పాటుగా అనేక ప్రాంతాలకు వెళ్లవలసి ఉంటుంది కావున చెక్కభజన కళాకారులు బస్సు పాసులు కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. జులై 22వ తేది నా నార్పల మండల కేంద్రం నందు జరిగే శ్రీ కోదండ రామా చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం ఆరవ ఆవిర్భావ దినోత్సవానికి రాయలసీమ వ్యాప్తంగా ఉన్నటువంటి చెక్కభజన కళాకారులు గురువులు మరియు రంగస్థలం కళాకారులు హాజరు కావాలని ఈ సందర్భంగా రాష్ట్ర అవార్డు గ్రహీత ఎస్ పుల్లయ్య కు ప్రముఖ రంగస్థలం నటులు నరహరి (నరసింహ) మరియు మిగతా చెక్కభజన కళాకారులకు ప్రముఖుల చేత సన్మానం ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చెక్కభజన కళాకారులు శ్రీ కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర నంది అవార్డు గ్రహీత అమ్మలదిన్నె కుళ్లాయప్ప కార్యదర్శి కే మల్లికార్జున డీలర్ రామకృష్ణ, డప్పు కళాకారుడు నాగేంద్ర, రమణ, బెరాకా శ్రీరాములు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టు మృతి





**మదనపల్లె -సూర్య వాస్తవం, జూన్18:** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి పట్టణం నీరు గట్టు వారి పల్లి సమీపంలోని చంద్ర కాలనీ వద్ద బుధవారం వేకుజామున రోడ్డు ప్రమాదం జరిగి స్కూటరిస్టు దుర్మరణం చెందాడు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడగా వారిని స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందించారు. ఘటనపై రెండవ పట్టణ పోలీసుల కథనం మేరకు వివరాలు.. మండలంలోని సీటీఎంకు చెందిన మహేష్(30) మరో మహిళ ప్రమీలతో నీరుగట్టుపల్లె రింగు రోడ్డులో జరుగుతున్న బంధువుల పెళ్ళికి వచ్చారు. రిసెప్సన్ అయ్యాక ఇద్దరూ సీటీఎం వెళుతుండగా, చంద్రకాలనీ వద్ద రోడ్డు దాటుతున్న తంబళ్లపల్లె మండలం, చెరువుముందర మేకలవారిపల్లె ఆదిరెడ్డి(48)ని ఢీకొని మహేష్ మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన ప్రమీల ఆది రెడ్డిలను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యసిగతులు అందించారు వారి ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు కేసు దర్యాప్తులో ఉంది.

# భాజపా నేతృత్వంలోని పరిపాలపై ప్రజలకు తెలియజేయాలి:బిజెపి



**పత్తికొండ టౌన్- సూర్య వాస్తవం ,జూన్ 18:** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 11 సంవత్సరాల అవినీతి రహిత, ప్రజోపయోగకర పాలనను పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు రామకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం బీజేపీ మండల స్థాయిలో వికసి వికసిత భారత్ సంకల్ప సభ ప్రత్యేక సమావేశం నిర్వహించి, అమ్మకు ఒక మొక్క అనే పిలుపుతో మండల నాయకులు మొక్కలు నాటడం జరిగింది. ఈ సమావేశం బీజేపీ మండల అధ్యక్షుడు కరణం నరేష్ అధ్యక్షతన అసెంబ్లీ కోకన్వీనర్ గోవర్ధన్ నాయుడు సమన్వయంతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య వక్త, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం నుండి భారీ నిధులు విడుదలైనట్లు తెలియజేశారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలుగా అవినీతిలేని పాలన కొనసాగుతుండడం భాజపా సిద్ధాంత పరమైన నాయకత్వానికి నిదర్శనం. భారత్‌ను ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలబెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రాత్మకం. ముఖ్యంగా కర్నూలు జిల్లాను పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేయడానికి వేల కోట్ల రూపాయల కేటాయింపులు కేంద్రం నుంచి జరిగాయని తెలిపారు. ఉజ్వల యోజన, జన్ ధన్, ఆయుష్మాన్ భారత్, పిఎం కిసాన్, హర ఘర్ జల్ వంటి పథకాల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నేరుగా లబ్ధిని అందించిందన్నారు. ఈ ఫలితాలను ప్రజలకు తెలియజేయడం బీజేపీ కార్యకర్తల బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పూన మల్లికార్జున, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మయ్య, కళాకారుల కన్వీనర్ రాం మోహన్, బిజెపి పత్తికొండ మండల ప్రధాన కార్యదర్శి వీరేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల, బిజెపి సీనియర్ నాయకులు కరణం చంద్రన్న, గోపాల్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**తిరుమల-సూర్య వాస్తవం,జూన్ 18:** హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస అనిదృత్ అనే భక్తుడు బుధవారం టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10,00,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తరపున ఆయన ప్రతినిధి వై.రాఘవేంద్ర తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.



# యోగాతో మానసిక ఒత్తిడి దూరం

## - ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

**నాయుడుపేట-సూర్య వాస్తవం, జూన్ 18 :** యోగా మన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చునని ప్రతి ఒక్కరి జీవితంలో యోగాను క్రమం తప్పకుండా కొన సాగించాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం సూళ్లూరుపేట నియోజకవర్గం లోని నాయుడుపేట మున్సిపల్ పరిధిలోని మునిరత్నం నగర్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం కార్యక్రమంలో భాగంగా యోగా ంధ్రబి 2025 కార్యక్రమం లో సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెల విజయశ్రీ. సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం. మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ. జనసేన సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ.. యోగా వలన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చుని అప్పుడే ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు రాష్ట్ర వ్యర్థంగా, జిల్లా వ్యాప్తంగా చేసుకుంటున్నాము అని యోగాంధ్రలో భాగంగా యోగా ను ప్రతి ఒక్క ఇంటికి ప్రతి ఒక్క మనిషికి చేరవేసేలాగా ముఖ్యమంత్రి ప్రజా ప్రతినిధులకు అందరికీ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున కూడా ప్రతి ఒక్క చోట ప్రతి ఒక్క ఇంట్లో, ప్రతి ఒక్క గ్రామం, సచివాలయం పరిధిలో మండల పరిధిలో నియోజకవర్గ పరిధిలో జిల్లా స్థాయి పరిధిలో అన్ని చోట్ల కూడా 21వ తారీఖున చాలా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం చేయబోతున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల నుంచి పెద్దవాళ్ళ వరకు ప్రతి ఒక్కరు కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు. యోగా మన జీవితంలో ఒక దినచర్యలో భాగంగా అవ్వాలనీ, 21 తారీకు తర్వాత కూడా ప్రతి ఒక్క యోగాను కొనసాగించాలని అన్నారు. యోగా మన శరీరానికి మేలు చేయడం తో పాటు ఏకాగ్రత పెరుగడం, మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత, దీర్ఘకాలిక జబ్బులను కూడా నయం చేస్తుందని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు యోగా ను మీ జీవితంలో ఒక భాగం చేసుకోవాలి యోగాంధ్రాలో భాగంగా మనం నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలలో అదేవిధంగా అన్ని మండలాలలో యోగ చేసే విధంగా చేస్తామన్నారు. ఉరుకుల పరుగులు జీవితంలో మార్పు రావాలన్న ఆరోగ్యం బాగుండాలి అన్న యోగ అనేది తప్పనిసరి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక అరగంటసేపు తమ కోసం సమయం కేటాయించి మెదడు, ఆత్మ ప్రశాంతంగా ఉండేలా ఆనందకర జీవితం గడపాలని అన్నారు.







నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రిని కూడా యోగాంధ్రలో భాగస్వామి అయ్యేలా యోగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడినుంచి దూరమయ్యేలా యోగా ను వారి జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్,పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,బిజెపి పట్టణ అధ్యక్షులు పి. రాజశేఖర్ రెడ్డి, శ్రీశ్రీ పోలేరమ్మలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు అవధానం సుధీర్,పలుకూరు ముత్యాలయ్య, మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లా, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు మహిళలు, విద్యార్థులు, యోగ అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు అండగా బీఎస్పీ : అధ్యక్షులు నాగరాజు

**రాప్తాడు-సూర్య వాస్తవం,జూన్ 18:** రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లె లో 8వ తరగతి చదువుతున్న దళిత ఎస్సీ మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన దాదాపు 17 మంది కామాంధులు రెండు సంవత్సరాలు గా లైంగికంగా అనుభవిస్తూ చివరకు బాలికను గర్భవతిని చేసిన సంఘటను తీవ్రంగా ఖండిస్తున్నామని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు పేర్కొన్నారు. అనంతపురం లోని స్థానిక జిల్లా పరిషత్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఛలో ఏడుగుర్రాలపల్లె కార్యక్రమంకు అడుగడుగునా పోలీసులు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడుగుర్రాలపల్లె కు వెళ్లకూడదు అని హుకుం జారీ చేశారు. అయినా కూడా బాధిత కుటుంబాన్ని ఓదార్చించడంతో పాటు పరామర్శించాలని, బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బయలుదేరగా ఎన్ ఎస్ గేట్ వద్ద చెన్నేకొత్తపల్లి ఎస్సై బిఎస్పీ నాయకుల వాహనాలను అడ్డుకుని అనుమతి కోసం పోలీసు స్టేషన్ కు రావాలని తీసుకెళ్లడం తో పాటు బిఎస్పీ నాయకులను అరెస్టు చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెలుతున్న బిఎస్పీ నాయకులను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థ కే పూర్తిగా విరుద్ధంగా ఉందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రోజురోజుకీ దళితులపై దాడులు పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు అండగా బిఎస్పీ పార్టీ ఉంటుందని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా బిఎస్పీ నాయకులు బాధిత బాలిక కు మరియు కుటుంబానికి అండగా ఉంటామని మీడియాతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శులు సిందనూరు నాగరాజు గద్దల నాగభూషణం,బైనేని శ్రీనివాస్ రాజు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అంకె కుళ్ళాయప్ప అనంతపురం నియోజకవర్గం అధ్యక్షులు హరి ప్రసాద్ తాడిపత్రి ఇంచార్జ్ నాగ సుబ్బరాయుడు శింగనమల ఇంచార్జ్ శ్రీనివాసులు కళ్యాణదుర్గం ఇంచార్జి నాగమ్మ కంచె గోపాల్ రాయదుర్గం ఇంచార్జి క్రిష్ణ రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు జయచంద్ర రాజు మహిళా నాయకురాలు నాగరత్నమ్మ షకీల శశి కళ నాగ వేణి జయమ్మ గంగాధర్ లేపాక్షి లింగరాజు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# రాప్తాడులో అన్న క్యాంటీన్: ఎమ్మెల్యే సునీత

**రాప్తాడు-సూర్య వాస్తవం,జూన్ 18:** ఎన్ని పనులు చేసినా, ఎంత సంపాదించినా, పొట్టకూటి కోసమే అనేది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే సునీత పేర్కొన్నారు. రాప్తాడులో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు పాత హాస్పిటల్ సమీపంలో అనువైన స్థలాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రభుత్వ అధి కారులు, ప్రజా ప్రతినిధిలు నాయకులు కలసి పరిశీలించారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో రూ. 65లక్షల నిధులతో ప్రతి రోజు ఒక పూటకు 3వందల మందికి పైగా రూ.5 ఉదయం టిఫిన్,మధ్యాహ్నం భోజనం అందించాలనే సంకల్పంతో త్వరలోనే రాప్తాడులో అన్నా క్యాంటీన్ ను ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పంపు కొండప్ప కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు సర్పంచ్ సాకే తిరుపాల్ తాసిల్దార్ విజయకుమారి ఎంపీడీవో విజయలక్ష్మి ఇతర అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**తిరుపతి- సూర్య వాస్తవం,జూన్ 18:** జూన్ 21వ తేదీ జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తారక రామ స్టేడియంలో ఏర్పాట్లును తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ పర్యాటకశాఖ ఆర్డి రమణ ప్రసాద్ తో కలిసి పర్యవేక్షిస్తూ .. జూన్ 21వ తేదీన తారకరామా స్టేడియం నందు సుమారు 10 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందుకు తగిన ఏర్పాటులను పగడ్బందీగా చేపట్టాలని తెలిపారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )